Regd No. N. 45 / M. 3813

వెల ఒక అణా

102849

హిట్లరు, మాలటోవు సంభాషణ

గోలకొండపత్రిక

గ్రీసువిజయ పరంపర

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౯ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥ కార్తీక బ॥ ౩ (౧౮-౨-౧౩౫౦ ఫ.) సోమవారము సంచిక ౫౪

అన్ని రంగములలో గ్రీకుసేనల విజయములు

ఇటాలీయ సేనలు వెనుకకు తగ్గుట

నవంబరు ౧౧వ తేదినుండి ౧౬వ తేదివరకు వచ్చిన ఇటలీ-గ్రీసుల యుద్ధపువార్తలలో గ్రీసు విజయపరంపరయు, ఇటాలీయ సేనలు వెనుకకు తగ్గుటయు ప్రధానాంశము లైయున్నవి. మొత్తముమీద ఈనాలుగురోజులలో గ్రీసు, అల్బేనియాలమధ్యసరిహద్దుపొడవున విస్తరించియున్న యుద్ధరంగములో ఉత్తరభాగమున ఇటాలీయ సేనలు విచ్ఛిన్నముగా చేర్చబడి, నవంబరు ౧౨వ తేదిన అనేక లుగొప్పపోరాటము ప్రారంభించెను. దానికిదక్షిణమున పిండూస్ రంగములో గ్రీకుసేనలు అల్బేనియా కొండలలో ఇదివరలో పట్టుకొన్నవిగాక మరికొన్ని కొండలను పట్టుకొనగలిగినవి. అంతకు కెదక్షిణమునకూడ గ్రీకుసేనలకు అనేకవిజయములు లభించినవి.

యూపైరస్ రంగంలో గ్రీకుసేనల రాకపోకల సౌకర్యములను పాడుచేయుటకు యత్నించుచుండినఒక ఇటాలీయ సేనలడివిజను గ్రీకుసేనలు తమను చుట్టివేసెదరనుభయములో చెదరిపారిపోయెను. దానికిసహాయమునకై వాలోనానుండి పంపబడిన ఇటాలీయసేనలుకూడ పారిపోయినవి. అహా! డావిడిలోకొందరు ఇటాలీయ సైనికలు కొంతవారి ఆయుధాదియుద్ధసామగ్రి గ్రీకులకు చిక్కెను. నవంబరు ౧౦, ౧౧, ౧౨వ తేదులలో గ్రీకులకు పిండూస్ రంగంలో అనేకు ఇటాలీయ సైనికులు, వారలఅధికారులును ఖైదీలుగ చిక్కిరి. ౧౨వ తేదిన సైనికులఒకకంపెనీ యంతయు చిక్కి గ్రీకులపక్షమున పోరాడదలచినట్లు చెప్పెను. ఈ రంగములో నవంబరు ౧౪వ తేదినాటికి గ్రీకుసేనలు కొరిట్జాకు ఈశాన్యదిశన రెండుమైళ్ళదూరములోనున్న సరిహద్దుకు చేరగలిగెను. ఈరంగములో గ్రీకుసేనలు ఇప్పుడు యుద్ధప్రారంభదినమున ఉండినచోట ఉన్నవి.

యూపైరస్ రంగములో ౧౬వ తేదినాటికి సేనలు కలామాస్ నదవద్దకు తిరిగివచ్చినవి. అమరునాటికి గ్రీకుసేనలు కలామాస్ నదినిదాటి, ఇటాలీయసేనలను అల్బేనియా పైపునకు తిరుగగొట్టినవి. ఉత్తరరంగమున ఇటాలీయసేనల కేంద్రమగు కొరిట్జా పట్టణము గ్రీకుసేనలుచుట్టవేయుటచే ఇటాలీయ సేనలు చిక్కిపోయినట్లు చెప్పుచున్నారు.

విమానాల దాడులు

విమానాలదాడులనుగూర్చి గ్రీకులు చేయుచున్న ప్రకటనలవలన తెలిసినంతవరకు ఇటాలీయవిమానాలు సరిగా శత్రుసైనిక ప్రధానస్థలాలపైబాంబులువేయక సామాన్య గ్రీకుజనుల నివాసాలపైవిశేషముగ బాంబులను, [illegible] ప్రయోగించుచున్నవి. గ్రీకువిమానాలును, వారికతోడుగావచ్చిన బ్రిటిషువిమానాలును ఇటలీయసేనలకు ముఖ్యమైన కోట్లపై బాంబులువేసి నష్టముకలిగించుచున్నవి.

నవంబరు ౯, ౧౦వ తేదీలలో గ్రీసుపై శత్రువిమానాలదాడులు లేకుండెను, కాని ౧౧వ తేది నుండి మరలఆదాడులు ప్రారంభమయ్యెను. ఇటాలీయవిమానాలు ౧౧వ తేదిన గ్రీసుదీవిలోకొన్ని గ్రామాలపైనను, ౧౧, ౧౨, ౧౩వ తేదీలలో గ్రీసులోకొన్ని పట్టణాలపైనను, పట్టణాలపైనను బాంబులువేసినవి. కొందరుజనులు మరణించిరి, కొందరికి గాయాలయ్యెను, కొన్ని యిండ్లు పాడయ్యెను. ఇదిఇటలీవిమానాలుచేసినపని. ఇట్లువచ్చిన ఇటాలీయవిమానములలో దానిని నవంబరు ౧౧వ తేదిన క్రీటుద్వీపములో కూల్చిన బ్రిటిషు విమానదళము సతతేష్టులు క్రిందికికూల్చెను. ౧౨వ తేదిన ౧౧ ఇటాలీయవిమానాలు క్రిందికికూల్చబడెను. మరి ౧౦ నాశముచేయబడెను.

గ్రీకువిమానాలు ౧౧ తేదిన వాలోనావద్ద ఇటాలీయుల శిబిరములు మున్నగువాటిపైనను, నౌకలపైనను, ౧౪వ తేదిన కొరిట్జాలో శత్రువిమానాశ్రయముమీదను, ౧౪వ తేదిన కొరిట్జా, ఆర్జిరోకాస్ట్రోలయందలి శత్రువిమానాశ్రయాలమీదను, పారిపోవుచున్న ఇటాలీయ సేనలమీదను బాంబులు వేసెను. విమానాశ్రయాలలోని శత్రువిమానాల నేకము పాడయ్యెను, ఈదాడులలో గ్రీకులవిమానముఒకటి నష్టమయ్యెను.

బ్రిటిషువారివిమానాలు కొర్జియాలో ఇటలీవారివిమానాశ్రయంమీదను, ౧౧వ తేదిన అల్బేనియా సముద్రతీరమందలి దురాజో రేవుమీదను, వాలోనాలో మందుసామగ్రిమీదను, ౧౪, ౧౫ అల్బేనియాలోని ఇటాలీయసేనలకు వస్తువులను పంపించే ఇటాలీయ సముద్రరేవులమీదను, ఆర్జిరోకాస్ట్రో విమానాశ్రయము మీదను టొరాంటోహార్బరుమీదను బాంబులువేసి చాలనష్టము కలిగించెను.

మరియు మధ్యధరా సముద్రములో బ్రిటిషువిమానాలుమూడుశత్రువిమానాల నిటీవల కూల్చినవి, ఇదేసముద్రములో బ్రిటిష్ సేనలు ఇటాలీయసేనలకు వస్తువులుకొనిపోవుచుండిన మూడు నౌకలను నవంబరు ౧౨వ తేదినాటికే ముంచివేసినవి.

ఇటాలీయులకు సలహా

ఇంగ్లండుపైదండయాత్రకు త్వరపడకుడు ఓర్పువహించుడు

జనరల్ కొర్జోలొసునో గారు గేజట్టా డెలపోపోలో అనుపత్రికలో ఒకవ్యాసమును వ్రాయుచు, ఇటాలియనులు శపథితదేశమైన ఇంగ్లండుపై దండెత్తుటకై యెంతఆలస్యము చేయుచున్నదనితొందరపడకూడదని యుద్ధశాస్త్రనీతొందరపడి బ్రిటనుపై దండెత్తినయెడల హిట్లరుయొక్కలక్షలజర్మనులను బలిగానయిచ్చినట్లగునని వ్రాసిరి. హిట్లరు ౫ లక్షల జర్మనుప్రజలను బలిదానముజేయుటకు సిద్ధముగాలేడు ఆర్థికముగా నష్టము జరుగకుండానే ఇంగ్లాండును స్వాధీనముజేసుకొనుటకై తగినసమయమునకు మిక్కిలిఓర్పుతో ఎదురుచూచుచుండెదనియు గలరు

ఫ్రెంచిప్రభుత్వానికి కాలనీల తిరుగుబాటు

ఫ్రెంచిప్రభుత్వానికి కాలనీల తిరుగబడుచు న్నేయున్నవి ఉత్తరఆఫ్రికాకుపోయిన జనరల్ వేగాండు గారు అక్కడ ఫ్రెంచిసేనలప్రధాననాయకుడుగా నుండి, ఆక్కడనుండి తిరిగి రానని వాదు ఇదితనుమానాస్పదముగానున్నది, యిండోచైనా గవర్నరుజనరలు డీకీగారు చైనానులలో డీగాలపక్షమువారుఎక్కువ ఒలంతు రైచిక్కులు పెట్టుచున్నారను కారణముచెప్పి రాజీనామానిచ్చినారట. డేగాల్ గారు ఫ్రెంచి ఈక్వటోరియల్ ఆఫ్రికాలో గాబొను ప్రధాననగరమగు లిబ్రెవిల్లు రేవునువశపరచుకొనగలిగినారు ఆక్కడఒక అన్సల్ వారంటుగారిని గవర్నరుగానియమించినారు. మధ్యధరాసముద్రమునుండి ఫ్రెంచియుద్ధనౌకలు ఇండోచైనా వైపుబయలుదేరినట్లువచ్చుయిండదు వారువారియొక్క అంత్యసందేశమును ఫ్రెంచిప్రభుత్వానికి పంపినట్లును జపాను నావికవిమానములను సేనలను సైగానులో దిగుటకైసిద్ధము ప్రక్కన చేరియున్నట్లును ఒకవార్తవచ్చినది

జర్మని ఇటలీ సైనికాధికారుల సంభాషణలు

జర్మను, ఇటలీలపై సైనికోన్నతాధికారులగు మార్షల్ వాల్టర్ కెటెలు మార్షల్ బడొగ్లియో గార్లు ఇన్సుబ్రుకులో ఆలోచనలు చేయుచున్నారట.

దక్షిణచైనానుండి జపాను సేనల నిర్గమనము

దక్షిణచైనానుండి జపాను సేనలన్నియు తొలగించివేయబడినవి క్వాంటుంగ్ [illegible] జపానుసేనలుండినచోట [illegible] భూమి చైనావశమైనది

డోడకనీస్ దీవులు

మధ్యధరాసముద్రములో ఇటాలీయులు తాము విమానాశ్రయాలను పెట్టుకొని, డోడకనీస్ దీవులలో బ్రిటిషు, గ్రీకుసేనలు చేరవచ్చునని ప్రతికాలు భయపడుచున్నారు [illegible] డోడకనీసు దీవులజనులు గ్రీకుసేనలతో కలసి [illegible] నున్నారు

హిట్లరు-మాలటోవుగారల సంభాషణలు

జర్మనీ, ఇటలీ, జపానుల ఒడంబడికచే అవసరమైనది

రష్యావిదేశాంగమంత్రి మాలటోవు గారు నవంబరు ౧౨వ తేదిఉదయము ౧౦ గం లకు బర్లినుకు చేరినారు, వారికిజర్మనీవిదేశాంగమంత్రి రిబ్బెన్ట్రాపుమున్నగు గొప్పఅధికారులు అన్హాల్టరీస్టేషనులో స్వాగతమిచ్చి తోడ్కొనివచ్చినారు

మాలటోవుగారు మొదట రిబ్బెన్ట్రాపు గారితో రెండుగంటలసేపు మాట్లాడిరి తర్వాత మధ్యాహ్నము హిట్లరుగారితో దీర్ఘకాలముసంభాషించిరి. మరునాడుదయము మాలటోవుగారు గోరింగుగారితోను, హెస్ హెస్ గారితోను సంభాషించినతర్వాత తమకై చేయబడినవిందును హిట్లరుతోకలిసి అనుభవించిరి తర్వాత హిట్లరుగారివద్దకుపోయి సంభాషించిరి సంభాషణల సమయమందు రిబ్బెన్ట్రాపు గారుకూడ ఉండిరి.

నవంబరు ౧౪వ తేదిఉదయం ౧౧ గం.ల వేళ మాలటోవుగారు తమఅనుచరులందరితోకలిసి బెర్లినునుండి ప్రయాణమైరి రిబ్బెన్ట్రాపు గారు వారిని అన్హాల్టర్ స్టేషన్వరకు సాగనంపిరి.

ఇదేసంభాషణరోజులలో రిబ్బెన్ట్రాపు గారు బర్లినులో రష్యా జపాను,తుర్కీలరాయబారులతో సంభాషించిరట. మాలటోవు గారు రష్యాకుచేరినతర్వాత హిట్లరు ముసోలినీల సంభాషణలు జరుగగలవనికొందరనుచున్నారు

సంభాషణల ప్రయోజనము

హిట్లరు మాలటోవుగారి సంభాషణలు చెయిన విషయమును [illegible] రాజకీయవేత్తలు పలువురుపలువిధములఊహలల్లుచున్నారు. ఇదివరలో అనేకసారులు ఇట్టిఊహలలో ముఖ్యాంశమువిస్మయము అబద్ధమైయుండుటవల్ల ఆఊహాలన్నిటిని తెలిసికొనుటవలన ప్రయోజనముండదనితలచవచ్చును, జర్మనులుమాత్రముచేసిన ఒకప్రకటనలో జర్మనీ, ఇటలీ, జపానులఒడంబడిక నేర్పాటుచేసికొనుటవల్ల మొదట జర్మనీ ఇటలీలను, తర్వాతజపానును, రష్యాతో రాజకీయార్థికములలో కలిసిపని చేయుటకొరకు పథకమునునిర్మించుటయు, జర్మనీ రష్యాలిదివరలో కుదుర్చుకొనియున్న ఒడంబడికలో జర్మనీరష్యాల పరస్పరసహకారము ఇప్పటికంటె వృద్ధియగుటకనుకూలముగ మార్పులేవైన చేయవగినచో ఆలోచించుటయు అవసరమయ్యెనని తెలిపినారు. ఇందుకై మాలటోవుగారిని బర్లినుకు రప్పించటమైనదట. సంభాషణలఫలితము గాజర్మనీ రష్యాలకు సమానముగ ముఖ్యములైన అన్నివిషయాలలోను అంగీకారము కుదిరినదని జర్మనులు ప్రకటించినారు.

మాటసువిలేఖరి ఈ సంభాషణల ప్రయోజనమునుగూర్చి తన అభిప్రాయమును తెలుపుచు జర్మనీ, ఇటలీ, జపానుల ఒడంబడికతో రష్యాచేరుటకు సమ్మతించియుండదనియు, జర్మనీ తన యుద్ధావసర వస్తువులను, బ్రిటిషు దాడులవల్ల భయములేకుండా, రష్యాలోఎక్కడనైనా ఉత్పత్తిచేసికొనుటకు రష్యా అంగీకరించినదీలేనిదీ ముందుగాని బయటపడదనియు చెప్పినాడు.

ప్రపంచపు వార్తలు

[illegible] యిండ్లలో దొంగతనము

[illegible] చిత్రమేమనగా నూతాలూకా [illegible] యింట్లోనే రెండువారాలక్రిందట [illegible] ఆమీనుగారు కష్టపడిసంపాదించి [illegible] అయ్యో పాపము! మాయమైపోయిం! ఈ వార్తవిన్నతర్వాత తాలూకాలో [illegible] కొర్పునిమానవుడే లేకపోయినాడు ఆ మొత్తమైనాకొద్దిపాటిదా? ౨౦౦౦ [illegible] దొంగిలించేవర కునన్నా [illegible] ఎప్పుడుదొరకుతారో అనస్తు [illegible] ఎప్పుడువారికె నాసకునష్టనో ఈశుభవార్తవినుట [illegible] తాలూకాజనులంతా నిరీక్షించుచున్నారు.

[illegible]

[illegible] ఇటికెలవాడుఅను గ్రామం [illegible] నెయువకుడు ఉరివేసుకొనిచచ్చి [illegible] నటిపెండ్లాముకలన ఒకకొడుకు [illegible] పెండ్లాన్ని చేసుకొన్నాడు. [illegible] కొంపురానికరకముండే ఆయన [illegible] ఆమెతో నిష్కర్షగా [illegible] పాపం [illegible]

[illegible]

[illegible] చేయుటకొరకు [illegible]

నాటకములు ఇస్లాంవ్యతిరేకం

ఈజిప్టులోని స్త్రీకళాశాలలో బాలికలకుఆటపాటలనేర్పినాటకములాడించుటకు సాధనచేయించుచున్నారట. దానికిముస్లింబాలికలు ఈపని ఇస్లాంమతవిరుద్ధమని పత్రికాప్రకటనచేసినారు.

కత్తుల పార్సెల్

సికింద్రాబాదులోనుండే హాజీబేగు అనేవాడు ఒకపార్సెల్ ఎక్కడినుండియో తెప్పించినాడు. కస్టమ్సులో పార్సెలునువిప్పిచూడగా అందుఅన్నియు కత్తులేయుండినవి, సెలవులేకుండానే తెప్పించినందులకు వానినిపట్టుకొని తర్వాత జమానతుపైవదలినారు

శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయము

చిన్నయసూరి జయంతి

[illegible] శుక్రవారముసాయంకాలము [illegible] గంటలనుండి నిలయములో బ్రహ్మశ్రీ [illegible] సుబ్బారావుగారి అధ్యక్షత క్రింద చిన్నయసూరి జయంతి జరుగగలదు.

ఉపన్యాసకులు-ఆచార్య ఖండవల్లి విశ్వనాథశాస్త్రిగారు, ఎం ఏ గారు ఉపన్యసింతురు

సంగీతవిద్వాన్ [illegible] వరసింహారావుగారు [illegible] గానము వినిపింతురు.

[illegible] సకాలమునకు దయచేయ ప్రార్థన.

ఇట్లు

గౌరవకార్యదర్శి

గాంధీమహాత్ముడు

(రెండుభాగములు)

రాజకీయముగను, సాంఘికముగను, ఆర్థికముగను అనారోగ్యస్థితిలో గాని సలుగ [illegible] అనాధ్యములైన, ఆత్మవిశ్వాసము [illegible] స్వయంశక్తి విడనాడి అనాథలైన భారతీయుల నుద్ధరించుటకై,

"ఎప్పుడెప్పుడు ధర్మము వృద్ధిచెందునో వానిని బోకార్చుటకై జన్మించుదు"నని శ్రీకృష్ణుడు పల్కిన [illegible]

మహాత్మా గాంధీ అవతరించిరి [illegible] గుండిన అద్వితీయమైన గ్రంథము

శ్రీ. [illegible] సీతారామయ్యగారి అమూల్యమైన "[illegible]" [illegible]

వెల ౧-౨ అణాలు.

దేశోద్ధారక గ్రంథమాల, సికింద్రాబాదు

సింధు శాంతికై ప్రాణార్పణము

అల్లాబక్షు సలాం కన్య నిశ్చయము

గాంధిమహాత్ముని ఆశయముననుసరించి సింధూ రాష్ట్రశాంతికై కృషిచేయుటకు వచ్చిన అల్లాబక్షు సలాంకన్యగారు కరాచిలో నవంబరు ౧౫వ తేదిన ఇట్లు చెప్పిరి. "సింధులో శాంతి, క్షేమములు పునరుద్ధరించబడువరకు గాంధిగారిమనస్సు శాంతి చెందదనుట నిజము. ఈ సత్యమును నేనుగాంచ జాలను. గాంధిగారికి పవాసమువల్ల కలిగినదానికంటె బాధ నేననుభవించుచున్నాను. హిందూ ముసల్మాను సమస్య గాంధిగారికి ఎంతమనోవేదన కలిగించుచున్నదో నేను చెప్పజాలను. ఇప్పుడు గాంధిగారికి రాజకీయములకంటె ప్రధానముకాదు మానవ ప్రేమ. అందరియెడల కరుణగలిగియుండవలెననునదియే. అట్టికరుణ వారికి యుద్ధమునకు తెగలవారిపైనను ఉన్నది. ఈ హత్యలచే నాహృదయము చాలా పరితాప మొందినది. నేనీ రక్తప్రవాహము ఆపలేనని నాకు కనపడినచో నాశాంత్యుద్యమము ఫలించుటకు ప్రాణార్పణము చేసెదనను నిశ్చయమును ఇక నెంతమాత్రము ఆపజాలను."

కాంగ్రెసు అధ్యక్షుని

విజ్ఞప్తి

నవంబరు ౧౫వ తేది సాయంకాలము కరాచిలో రాంబాగు రికరియేషన్ గ్రౌండ్సులో కాంగ్రెసు అధ్యక్షుడగు మౌలానా అబుల్ కలాం ఆజాదుగారు హిందూ ముసల్మానుల ఐకమత్యమునకై ఆవేదనతో విజ్ఞప్తి చేయుచు ఉపన్యసించిరి.

"ముసల్మానులైయున్నందున మీరు ఇపుడే అవతరించుచున్న అంధకారపునీడలను తొలగించుట విధియైయున్నది. నేనిచటికి మీహృదయ కవాటములను తట్టిచూచి, మీరు నావిజ్ఞప్తి విని నాకు సహాయము చేసెదరో లేదో చూచుటకై వచ్చియున్నాను" అని వారు చెప్పిరి.

తనకెంతో పనియున్నను, తాను సింధుప్రజల యొక్క మామూలు పరిస్థితులను పునరుద్ధరించుటలో తోడ్పడుటకై వచ్చితినని మౌలానాగారు చెప్పిరి. తన ఆగమనముచే ఇంద్రజాలిక ఫలితములు కలుగక పోవచ్చును గాని, కాని స్వయముగా ఇక్కడి పరిస్థితుల నేనుచూచి నాచేతనైన సహాయమునంతయు చేయవలెననుతలంపుతోనే నేను వచ్చియున్నాను. తాను అక్కడనుండి నన్ను రోజులు ప్రతినిధివలెను అగొప్ప ప్రయోజనసాధనకే వినియోగించగలవనిరి.

సింధు అసెంబ్లీలో కాంగ్రెసు సభ్యులసంఖ్య మాత్రమే అయినను వారలు అందరియిరుపక్షముల సభ్యులను సమానస్థితిలోనుంచగలరు. ఏ పక్షము వారు ఆరాష్ట్రక్షేమముకొరకై పనిచేయుటకు ఇష్టపడుదురో ఆపక్షమును బలపరచుటకును, ఇపుడు దేశంలో కాంగ్రెసుకుండే రాజకీయాధికారము ఏ పాటిక్రమశిక్షణవల్ల వచ్చినదో ఆపాటి క్రమశిక్షణను పాటించుటకును ఆ కాంగ్రెసు సభ్యులు నిశ్చయించుకొని యున్నారు.

కాంగ్రెసు కార్యవర్గనిర్ణయము తొందరపాటుతో చేసినది గాక ౧౨ మాసాలనుండి ఆలోచించి తేల్చినదని ఆజాదుగారు చెప్పిరి. యుద్ధము ప్రకటించుటకుముందు ప్రభుత్వమువారు కాంగ్రెసు పార్టీనడిగి కనుగొననందుకు మౌలానాగారు విచారపడిరి.

బ్రిటిషు ప్రభుత్వమువారు కేంద్రశాసనసభయను అసెంబ్లీని అడిగి కనుగొని యుండవలెను. అప్పటికని కాంగ్రెసు యుద్ధప్రకటనను సమ్మతించక ద్వేషించునో బ్రిటను నెవరుగాని తప్పపట్టజాలరు. కాంగ్రెసు తనకుహిట్లరుపద్ధతియు, దానివల్లజరిగే ప్రతిదియు గిట్టదని నిస్సంశయముగా ప్రకటించియుండెను. అయినను బ్రిటిషు ప్రభుత్వము భారతదేశభావమును ప్రకటించుటకు అవకాశము నీయక మైత్రితో అందించిన హస్తమును తిరస్కరించెను.

సింధురాష్ట్రంలో రాజకీయభేదములున్నవని ఒకరినొకరు పోరుచుకొనుట సరికాదనిరి. సింధుజనసంఖ్యలో ముసల్మానులు నూటికెంబదిమంది యున్నారు. వారలు అల్పసంఖ్యాకులయెడ తమ విధిని గుర్తించవలెను. ముసల్మానుసంస్థలన్నీ కలిసినచో ఈసమస్యను పరిష్కరించుట కష్టముకాదు. ప్రభుత్వముతో భేదభావమున్నను, సింధురాష్ట్రంలోనుండి అరాజకమును తొలగించుటకు ముసల్మానులు తోడ్పడవలెననిరి.

సైలుయాత్రకు ముందు

ఆజాదుగారు ౧౫వ తేది సాయంకాలము కరాచిలో విమానంలో దిగినపుడు సింధు మంత్రులు వారికి గౌరవమొసగిరి. అచటికి ముసల్మానులనేకులువచ్చిరి. మౌలానాగారు కరాచిమేయరుగారియింటిలో బసచేసిరి. అక్కడికివచ్చిన వారలతో మాట్లాడుచు ఆజాదుగారు "నేను జైలుయాత్ర చేయుటకుముందు సింధుకుపోయి చూచిరావలెననుకొంటిని. అందుచే ఇతరకార్యక్రమము నంతయు కట్టిపెట్టుటకు నిశ్చయించి, కరాచికి వచ్చితిని. నేనువచ్చినపని విఫలము కాగలదని నాయాశ" అని చెప్పిరి.

మోటారుకారులు

అమెరికాలో ఒకమంచి మోటారు సిద్ధము చేస్తే ౧౪౦౦ రూపాయిలు అగును. దానినే ఇండియాలో ౩౫౦౦ రూపాయిల కమ్ముచున్నారు. ఈ ఎక్కువ ౨౧౦౦ రూపాయిలు ఓడకూలి, భీమాకమిషను, దిగుమతిసుంకము, మున్నగువాటిమీద పోవును.

ఈ కారణాలచేత ఇండియాలో మోటార్లు సిద్ధముచేసిన ౧౪౦౦ రూపాయిలకే అమ్మవచ్చునని సర్ విశ్వేశ్వరయ్యగారు ప్రణాళికను సిద్ధముచేసిపెట్టినారు. ఇండియాలో మోటారు యంత్రాలయము స్థాపించితే ఏటేట ౧౨౦౦౦ మోటార్లు సిద్ధము చేయగలరు. జర్మనీలో మోటారుపరిశ్రమకు హిట్లరు మంచిసహాయం చేయుచున్నాడు. అందుచేత ౧౯౩౨లో జర్మనీలో ౫౨౦౦౦ కార్లుసిద్ధమై తే ౧౯౩౭లో ౩౨౫౦౦౦ కార్లు సిద్ధమయ్యెను. కాని అట్టిసానుభూతి ఇండియాలో బ్రిటిషు ప్రభుత్వమువారు చూపించుట లేదు.

ఒక సంవత్సరంలో

౮౧౮ హత్యలు

సింధురాష్ట్ర కళంకము

సింధురాష్ట్రంలో ౧౯౩౯ సంవత్సరంలో ౮౧౮ హత్యలు జరిగినట్లు ఆరాష్ట్రపోలీసు పరిపాలన నివేదికలో తెల్పబడినది. అంతకుముందు ఏడు ౧౬౭ హత్యలుమాత్రమే. ఈవిధంగా హత్యల సంఖ్య హెచ్చుటకు రాజకీయ కారణాలతోను, మతద్వేషంతోను హత్యలుచేయుటయే హేతువని ఆ నివేదికలో చెప్పబడినది. ఇట్టినేరాలకు కనిపెట్టి సాగకుండచేయుటకు జమీందారులు సహాయము చేయనందుకు గవర్నరుగారు వగచినారు.

అమెరికాలో

భారతదేశ విషయమై

ఆందోళన

భారతదేశంలో పరిస్థితులచే అమెరికాలో అనేకులకు ఆందోళన కలిగినదని ఒక బ్రిటిషుపత్రిక యొక్క అమెరికా విలేఖరి తెల్పుచున్నాడు. త్వరలో బ్రిటను భారతదేశమువారును సంతృప్తికరమైన ఒడంబడికకుదిరితే బాగుండునని వారను కొనుచున్నారట.

లార్డు హాలిఫాక్సుగారి

రాజీనామా

బ్రిటిష్ ప్రభుత్వములో ఇపుడు విదేశాంగమంత్రియగు లార్డు హాలీఫాక్సుగారు రాజీనామా ఈయవచ్చుననియు, వారిస్థానంలో ఈడెన్ గారు రావచ్చుననియు, ఈడెన్ గారిస్థానంలో ఇపుడు ఇండియా సెక్రటరీ ఆఫ్ స్టేట్ అయిన ఆమెరీగారుగాని, బ్రిటను హోంమంత్రియైనసర్ జాన్ ఆండర్సన్ గారుగాని రావచ్చుననియు ఒక బ్రిటిషుపత్రిక న్యూస్ క్రానికల్ లో వ్రాయబడినది.

వైస్రాయి కార్యనిర్వాహక

సభ

విస్తరణ ఆగిపోవుట

వైస్రాయిగారు తమకార్యనిర్వాహకవర్గమును విస్తరించి అందు కాంగ్రెసు ముస్లింలీగు హిందూమహాసభ అది హిందూ ప్రతినిధులను తీసుకొనుటకు ఆలోచనలు చేసి ౫౨ నాయకులను పిలిచి అంగీకరించి ఆశలుపెట్టియుండిరి. తుదకు కాంగ్రెసువారు సత్యాగ్రహములో దిగిరి ముస్లింలీగువారు ముస్లిమ్ కరించుకొనిరి హిందూమహాసభవారు ఒప్పుకొనకపోయిరి. అసలువిస్తరణ ఆలోచననే అందుచేత ఈనవంబరు ౨౦వ తేది వారు వైస్రాయిగారు శాసనసభలో మాట్లాడునప్పుడు ఇకవిస్తరణలేదు అనునిర్ణయాన్ని తెలుపుతారని అనుకొనబడుచున్నది.

విదేశ వస్త్రధారణచే

ఇండియానష్టము

డాక్టరు పట్టాభిగారి విజ్ఞప్తి

౧౯౨౧ సంవత్సరమునకు పూర్వము ఈదేశంనుండి సాలుకు దాదాపు ౧౫ కోట్ల రూపాయలు విలువగల ఖద్దరు దేశాలకు ఎగుమతి యగుచుండేననియు, నేటికిం ఎగుమతి వ్యాపారం నిలిచిపోవడమేకాకుండా దేశీయులతమకు కావలసినగుడ్డలను విదేశాలనుండి దిగుమతి చేసుకొనుచున్నారనియు, ఈ దుస్థితి అంతమొందవలయునని మహాత్ముడు సూచించిన విధంగా ఖద్దరు ఉత్పత్తి ఉద్యమము వ్యాప్తి చెందవలయుననియు డాక్టరు పట్టాభిగారు విజ్ఞప్తిగా వ్రాసినారు. అందలిభాగములు క్రింద ప్రకటించబడుచున్నవి.

భారతీయులకు కావలసినగుడ్డ

(ఇపుడు ఇండియాలో ప్రజలకందరికి మొత్తం ౬౩౨ కోట్ల గజాలబట్టలు కావలెను దనిలో ౪౧౦ కోట్లగజాలు ఇండియాలో భారతీయుల మిల్లులలో తయారవుతున్నాయి ౧౬౨ కోట్ల గజాలను సీమనూలుతో చేతమగ్గాలమీద నేస్తున్నారు. ౭౦ కోట్లగజాలు విదేశాలనుంచి వస్తున్నాయి. దేశంలో ఖద్దరుబట్టలు ౧౧౮ కోట్లగజాలుమాత్రమే నేయబడుతున్నాయి)

మిల్లులపరిశ్రమ

బ్రిటనులో లాంకషైరునుంచి యిదివరకు వచ్చే సీమగుడ్డల దిగుమతులు యిప్పుడుతగ్గిపోయినందున సీమగుడ్డలఖరీదులో ౪౪ కోట్ల రూపాయిలు మిగిలాయి గాని యీధనమంతా నగరాలలో కోటీశ్వరులైన దేశీయమిల్లుల యజమానులకే ముడుతోంది గాని నిరుపేదలైన గ్రామవాసులకు చిల్లిగవ్వయినా ముట్టడంలేదు

౫౦ లక్షలమగ్గాలు మూలబడుట

విదేశాలనుంచి సీమబట్టలను విస్తారంగా మనదేశానికి పంపించి వాటిని మనదేశంలో చేతిమగ్గాలమీద బట్టలునేసేవారికి పనిలేకుండాపోయింది. అందువల్ల మనదేశంలో ౫౦ లక్షల మగ్గాలు మూలబడిపోయాయి. ఈ ౫౦ లక్షలమగ్గాలమీద బట్టలను నేయడానికి కావలసిననూలును సమకూర్చడానికి ౧౦ కోట్ల రాట్నాలమీద నూలు వడకాలి వారికి కావలసిన ఏకులను సప్లయిచేయడానికి కోటిమంది ఏకులను తయారుచేస్తూ వుండాలి. ఈలాగుపనిజరుగుతూ వుండాలంటే బట్టలువుతికేచాకర్లు, రంగులువేసే రంగరేజులు. అద్దకంపని వారుమొదలైనవారు ౫౦ లక్షలమందివుండాలి. వడ్రంగులు మొదలైనవారు మరి ౫౦ లక్షలమందికావాలి. ఈరీతిగా దేశంలో అన్ని గ్రామాలలోను ఖద్దరుబట్టల పరిశ్రమ గృహపరిశ్రమగా మిక్కిలిజోరుగా జరుగుతూవుంటే వక్క యీఖద్దరు గృహపరిశ్రమవల్లనే యేకకాలంలో ౧౨ కోట్లమందికి జీవనాధారం యేర్పడుతుంది. ఒక్కొక్క పనివాడు ఆఖరుపక్షం నాలుగణాలనుంచి మిక్కిలి హెచ్చుపక్షం మూడురూపాయలవరకు మాత్రమే ఆయాపనులనుబట్టి సెట్టుబడి పెట్టవలసివుంటుంది. పెట్టుబడికి వందలువేలు అక్కరలేదు. ఇదిబహుస్వల్పం"

ఆంధ్రపత్రిక,

డక్కన్ అస్యూరెన్సు కంపెనీ

లిమిటెడ్, బెజవాడ

ఆకర్షణీయమైన నవీన భీమాపద్ధతులు. పెట్టుబడిసొమ్మునకుగాను భద్రతయున్నూ, పాలసీదార్లకు హామీయున్నూ, క్లెయిములు, శీఘ్రముగా పరిష్కరించుట మున్నగు ప్రత్యేక సౌకర్యములు గలవు.

మీ జీవితమును యిదివరలో భీమాచేసకొని యున్నారా లేనిచో నేడే భీమా చేసికొనుడు. ఆలసించినచో మీ జీవితము భీమా చేసికొనుటకు అర్హత లేక పోవచ్చును.

కావలెను: — ఆంధ్ర మరియు నైజాము రాష్ట్రములందన్ని జిల్లాలలోను న్నూ ఏజంట్లు కావలసియున్నారు. మంచికలుకుబడి, సమర్థతగలవారికి ప్రోత్సాహకరములున్నూ శాశ్వతమగునట్టి షరతులపైన ఏజన్సి ఇవ్వబడును.

పూర్తి వివరములకుగాను ఈదిగువ సూచించిన అడ్రసుకు వ్రాసినచో బడయగలరు.

డక్కన్ అస్యూరెన్సు వి. రామప్ప రెడ్డి, దేశముఖు

ఛీఫ్ ఏజంటు. డక్కన్ అస్యూరెన్సు కం. లి.

(నైజాము రాష్ట్రమునకు)

మునగాల రాజాగారి బంగళా, సరేసుక్కూ, దేవదర్కాస్తు, హైద్రాబాదు-దక్కన్

దక్కన్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

హెడ్ ఆఫీసు

బెజవాడ

భాగ్యవంతులు గండు

నిజాంరాష్ట్రమున ప్రకటింపబడు ఏకైక వ్యవసాయసంచిక

హైదరాబాదు ఫార్మర్

ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూభాషలలో కలిసి ప్రకటింపబడును

దీనికి చందాదారులై

వ్యవసాయాభివృద్ధికి, పైరులకు కలుగు చీడలు, పురుగులబాధలనుండి రక్షించుకొనుమార్గముల తెలుసుకొనుడు. ఎక్కువధనమును సంపాదించుటకు ఎట్టివ్యవసాయపద్ధతుల నవలంబింపవలయునో, ఎట్టివిత్తనము లుపయోగించవలయునో తెలుసుకొనుడు.

హైదరాబాదు ఫార్మరు

తమకు యీవిషయములన్నింటిని విశదపరచగలదు

యీవిషయ పరిజ్ఞానము తమకు ఐశ్వర్యము చేకూర్చును

సంవత్సరపుచందా హాలీరూ 3/- మాత్రమే. వి.పి చార్జీలువేరు. ఎసోసియేషన్ సభ్యులకు యీ సంచిక ఉచితము. సభ్యత్వచందా సంవత్సరమునకు రూ 5/- మాత్రమే.

యీరోజే యీక్రింది విలాసమునకు వ్రాయుడు:-

గౌరవకార్యదర్శి,

హైదరాబాదు ఫార్మింగ్ ఎసోసియేషన్

మ.ఘ.వ. నిజాంప్రభుత్వ వ్యవసాయశాఖ, సైదరగూడ, హైదరాబాదు-ద.

"చదువండయ్యా చదువండి!" "చదివియితరులకు దెలుపండి"

సత్యంవద-ధర్మంచర

"వైదిక ధర్మ గ్రంథ మండలి"

"వెలసినదండోయి, వెలసిందీ!!!" వై.

వెర్రిఖర్చులను విడనాడండి, వేగమె సభ్యులుగాచేరండీ!,

☞ 3౬౦ పుటలకు, సంవత్సరచందా రు ౧-౪-౦ మాత్రమే,

వెలువడిన గ్రంథములు

౧. వేదమే ఈశ్వరీయజ్ఞానము	వెల ౦-3-౦	పోస్టుఖర్చు	౦-౧-౦
౨. ఆర్యసమాజమన నేమి?	,, ౦-౬-౦	,,	౦-౨-౦
౩. పంచమహాయజ్ఞవిధి	,, ౦-3-౦	,,	౦-౧-౦
౪. వైదికసంధ్యా రహస్యము	,, ౦-3-౦	,,	౦-౧-౦

సూచన:— పై నాలుగు గ్రంథములు నొకేసారి గొనువారికి ఒకరూపాయి మనియార్డరు అంపిన తపాలాఖర్చు, మేమే భరించి గ్రంథముల నంపగలము. రూపాయకు తక్కువగా నిచ్చువారు పోస్టుఖర్చుసహా రిజిష్టరు పంపవలెను. ఉత్తరములు, మనియార్డరు పంపువారు పూర్తి అడ్రసుగల లేఖను వ్రాయవలెను.

వలయువారు — అంద్రతిప్రగడ వేంకటేశ్వరరావు

ప్రకాశకులు

౫౦౧ దేవీదీనుబాగు, సుల్తానుబజారు, హైదరాబాదు,దక్కన్

చింతపల్లు

చెన్న కేశవ ఆంధ్ర గ్రంథాలయము స్థాపన

శ్రీకాకుళం జిల్లా పర్కి తాలూకాలో చేరిన చింతపల్లు అను గ్రామములో ౨౪-౭-౪౦ తేది కార్తీక శు౧౦ శనివారము రోజున చెన్న కేశవాంధ్ర గ్రంథాలయము స్థాపింపబడినది.

అగ్రాసనాధిపతి కలకొండ పెదమల్లయ్యగారు ఉపాధ్యక్షుడు కొండూరు లక్ష్మయ్యగారు, కోశాధ్యక్షుడు దాచపల్లి చెన్నయ్యగారు, కార్యదర్శి కొసంకేశవులుగారు, సహాయకార్యదర్శి చెన్నైయాదయ్యగారు.

ఇంకా ఆరుగురు కార్యనిర్వాహక సభ్యులుగా యెన్నుకొనబడిరి. ఇట్టి గ్రంథాలయమునకు ఉచితముగా గ్రంథములు యిచ్చిన దాతల నామములు.

౧౬ గ్రంథములు కొసంకేశవులుగారు, ౨ కొండూరులక్ష్మయ్యగారు. ౩౭ కలకొండ పెదమల్లయ్యగారు, ౯ వీరబ్రహ్మవీరయ్యగారు, ౩ కొసం జగన్నాథంగారు, ౫ కే. యాదయ్యగారు (హైదరాబాదు నివాసులు)

మొత్తం ౭౦ గ్రంథములతో స్థాపింపబడినది.

ఇట్లు
కాసం కేశవులు
కార్యదర్శి

సంగారెడ్డి

శ్రీయుత బసాలతుజాగారు దర్శనమిచ్చుట

(ఓ.మీ.) ఖై ౧౫౫౦ ఫ

సంగారెడ్డిలో స్టేషను జండాలతో అలంకరింపబడియుండెను. అన్ని వీధులలో పోలీసులు తమ తమ పనులను చక్కగా చూచుచుండిరి. సరిగా ౯౪ గంటలకు శ్రీయుత సాహెబ్జాద బసాలత్ జాగారు పురములోనికి వేంచేసిరి ఇక్కడి తాలుకుదారును పోలీసు మొహతమీం సాహెబుగారును బ్యాండువాయిద్యములతో శ్రీయుత బసాలతుజాగారికి స్వాగత మిచ్చిరి. అటుతరువాత మిడిల్ స్కూలుకు వెళ్లిరి. అక్కడను కొంచెము సేవుజూచిరి-ఆటుతరువాత ఆంపామన్లోనికి పోయిరి-అక్కడ పోలీసు లైన్ సలామి జరిగెను. ఆటుతరువాత తిరిగి మెదకు వెళ్లిరి.

ఖమ్మం

(ఒక విలేఖరి) ఖై.

నిన్నటిదినం ఖమ్మం మెట్టు జిల్లామీద ఒక సొరంగములో ఒక స్త్రీశవము చిత్రవధగావింపబడినదిగ నుపించెను. పోలీసువారి పంచనామాచేసి తీసుకొనివచ్చి హాస్పిటలులోనుంచిరి. శవము కొన్ని దినముల క్రింద హత్య గావించబడినదానివలె అమితదుర్గంధమును వెదజల్లుచున్నది స్త్రీ ఎవరైనది యు వివరములు తెలియలేదు పోలీసువారు తగుశ్రద్ధతో విచారించుచున్నారు

ప్రకటించబడని వ్రాతలు

ఈక్రింది విషయములను గూర్చి మాకు చేరిన వ్రాతలను ప్రకటించజాలనందులకు విచారపడుచున్నాము:

(౧ ప్రజాసంస్థలనుస్థితి వ్యక్తులవిమర్శ చేరియున్నది)

౨) సనాతనుని ఆగమనము (వ్రాసినవారి పంతకము విలాసము లేదు)

హైదరాబాదు మహిళా సభ

మ. సు. వ. నిజాం ప్రభువుగారి సందేశము

హైదరాబాదు సంస్థాన మహిళాసభకు, మ. సు. వ. నిజాం ప్రభువుగారీ క్రిందిసందేశము నుపంపిరి

“హైదరాబాదు సంస్థాన మహిళాసభ సరియైనమార్గమునందే పనిచేయుచున్నందుకు నేను చాలసంతసించుచున్నాను తిరిగి మహిళాసభవారి కసమావేశ సందర్భమున సందేశము నుపంపి, మహిళామహాసభయొక్క నిరంతర కృషిని మరింత ఉత్సాహపూరితముగాజేయుట నాకు అత్యంతానందము గానున్నది భిన్నవర్గాల ఐకమత్యమునకున, మతసహనమునకును మీరు చేసిన విజ్ఞప్తి ప్రస్తుతము ప్రపంచమున సంగ్రామజ్వాలలు వ్యాపించి క్లిష్టపరిస్థితులలోనుండి గొప్పమార్పులుపొందుచున్న సమయమునకు తగినదైయున్నది మరియు, మనదేశము ఏకముఖమున రేయిటు [illegible] ఎటువంటి వినాశకారియగు శక్తినైనను ఎదిరించిపోరాడుట చాలముఖ్యము. సర్వమానవ సౌభ్రాతృత్వమును తమపిల్లలహృదయములయందు నాటునట్లుగ బోధించి తల్లులు ఈ విషయంలో గొప్పసేవను చేయగలరు

ఐకమత్యమును చేకూర్చుటకై చేయవలసిన కార్యములలో ముఖ్యమైనది ప్రజలను విద్యావంతులుగాచేయుటయును మాటలో సందేహమేమియు లేదు. మీ మహిళాసభదేశాభివృద్ధికై చాలకృషి జేయునని నేనభిప్రాయపడుచున్నాను. అందుకై సంస్థానములో నిరక్షరాస్యతను నిర్మూలము చేయుటకు నిర్ణయించవలెను నా ప్రభుత్వము ఈ విషయమునందు తనయావచ్ఛక్తిని ఉపయోగించి, సరియైన విధముగ పనిచేయుచున్నది నిరక్షరాస్యతను చాపుటకై, నాప్రభుత్వము యిదే ఆ విషయమునపనిచేయుచున్న ఏసంఘములో గాని సహకారముతో పనిచేయుటను చాలసంతసించుదును. ఎందుచేతననగా, జ్ఞానము పొందుట కన్నిటికంటెను ముఖ్యమైనది మీరే, నుక జ్ఞానము వ్యాపింపచేయుటయే ముఖ్యవిషయముగా జేసుకొనిదానియందుత దేక ధ్యానములో పనిజేసినయెడల, మీయితరాభిప్రాయములు యితర కార్యములు [illegible] యంతటఆవేకొనసాగును

మీరుమీమంచి కార్యములయే ఆర్థునులేనంతయెనుమడించిన శక్తితో జయప్రదముగా కొనసాగింపగలరని నాహృదయవిశ్వాసము

‘జ్యోతి’ [illegible]

వ్యాసరచన పోటీ ఫలితములు,

[illegible]


౧ కోదాటి పాండురంగారావుగారు, ముట్టిహామాసము వెండిగిన్నె.

౨ నల్లాన్ చక్రవర్తుల ఒగన్నాథాచార్యులగారు, ౨ వ బహుమానము భాగవతము,

౩ డి. కృష్ణమాచార్యులుగారు ౩ వ బహుమానము, భారతము.

౨చకులు మరింత యుత్సాహముతో ముందుకు వ్యాసములను పంపప్రార్థన.

ఇట్లు
య కృష్ణమూర్తి
సంపాదకుడు



1941 ఫిల్కో ఆటోమేటిక రేడియోలు-

ఇప్పుడే వచ్చినవి.

[illegible] అసమానమైనవి.

వెల వి. రూ. 175/- మొదలు
రూ. 725/- వరకు.

[illegible] రేడియో సెట్లు అనుభవముగల్గిన [illegible] బాగుచేయబడును.

ఫోటో నెం. 713

ఏ. ఘ. వ. నిజాంరాష్ట్రమునకు ఏజంట్లు.

కె. వరదరాజ్

29 కింగ్స్వే - శికిందాబాద్

వివాహకాలమునకు మంచి అవకాశము

బేగమ్‌బజారులోవున్న మా బట్టలదుకాణము సుల్తానుబజారులో దిల్ పాటాకీసు కెదురుగా ఆశ్వయుజ శు. ౧ రోజున తెరువబడినది.

మా వద్ద

పలువిధములయిన సరుకులు

బనారసు [illegible], కంచి, బెంగుళూరు పుల్లంపేట, పెద్దాపురం, రీగల్, పైఠన, ఖంబాయితు మధుర, గద్వాల మొదలగు వివిధ రాష్ట్రములనుండి మంచిడిజైనుల చీరెలు, కోకలు, ధోవతులు, జాకిట్లుకు అవసరమగు బట్టలు తెప్పించబడినవి. వెల చాలాసరసము!!

ఒకసారి వచ్చిచూచినచో మాకే తెలియగలదు.

నీలకంఠం నరసింలు - కెంచె రాజయ్య

వర్తకులు, హైదరాబాదు-దక్కన్

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ

(లిమిటెడ్)

హెడ్ ఆఫీసు:-మచిలీపట్నము

అత్యల్పమగు రేట్లతో అత్యధికమయిన హామీనిచ్చునది “ఆంధ్ర” మంచిఆర్థిక [illegible] తగుపాటిగినాదాయము కలవారికీకూడా తమజీవితముల బీమాచేయుటకు అందుబాటులోనున్నది ఆంధ్రభీమాసంస్థయే.

మాయభివృద్ధిని గాంచుడు.

సంవత్సరము		క్రొత్త వ్యాపారం.	ప్రిమియం రాబడి.	ధనానిధి.
1927	..	రూ. 6,32,500	రూ. 44,330	రూ. 29,000
1930	.	,, 13,73,500	,, 1,93,000	,, 2,15,000
1933	.	,, 19,42,000	,, 2,98,000	,, 7,16,000
1935	..	,, 27,10,000	,, 4,60,900	,, 11,57,000
1939	..	,, 35,29,000	,, 3,06,500	,, 26,30,000

రూ. 14 లక్షలు సర్కారువారియొద్దను, నారంగీకరించి [illegible] అమలులోనున్న [illegible] రూ. 1,60,00,000 మీరు భీమాచేయుటయేగాక, మీబంధువులుకూడాగూడా మావద్ద భీమా చేయింపుడు.

[illegible] ఏజంట్లు నిజాంరాష్ట్రమునందు కావలెను

వివరములకు సెంటు కే క్రింది వారికి వ్రాయుడు.

గాదేపల్లి జగన్నాథం,
[illegible]
కింగ్స్వే, శికింద్రాబాదు.

వీర్యస్తంభనరసాయనము

5 గంటలు వీర్యము ఆపును

[illegible] 40 దినముల ఖరీదు రు.5-0-0 లు, వి. పి. ఖర్చులు రు. 0-8-0 [illegible]

డాక్టర్ రత్నం అండ్ సన్సు మెడికల్ హాల్. [illegible] బి. [illegible] పేట. హైదరాబాదు-దక్కన్

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర కార్తీక బ॥ 3

సోమవారము

ప్రజా సంస్థల శాసనము

గతవారం (ఆదివారం) ౧౧ నవంబరు నాటి జరీదా (గజెట్) లో ప్రజా సంస్థలశాసనము పూర్తిగా ప్రకటింపబడినది. దానికే ఇంగ్లీషులో "సొసైటీస్ రిజిస్ట్రేషన్ ఆక్టు" అందురు. ఉర్దూలో "ఖానూనే రిజిష్టరీ అంజుమన్ హా మొదిఫాహీం" అని అన్నారు. ఈనాటికైనా ఈశాసనమైందని ఆనందించవలెను. ఇంకను ట్రస్ట్ శాసనము కానేలేదు. అదెన్నియేండ్లకు తర్వాత చర్చకు వచ్చునో జోస్యము చెప్పవీలులేదు.

ఈప్రజాసంస్థల శాసనము బ్రిటిషిండియాలో ౧౮౬౦ క్రీ.శ.లో అనగా సరిగా ౮౦ సంవత్సరములక్రిందట అయియుండెను. అంతకు పూర్వముకూడా "వాఙ్మయ విజ్ఞానసంస్థల శాసనము" అను పేరుతో క్రీ. శ. ౧౮౫౦లో ఒకశాసనముండెను. దానినే కొద్దిగాపెంచి ౧౮౬౦లో శాసించిరి. మనరాష్ట్రములో కావింపబడిన శాసనముపై ౧౮౬౦ నాటి శాసనము యొక్క తర్జుమా మాత్రమే. పూర్తిగా నకలని అనిపించుకోనకుండుటకై బ్రిటిషుఇండియా శాసనములో ౨౦ సూత్రాలుంటే మన శాసనంలో ౧౯ సూత్రాలున్నవి. అనగా బ్రిటిషిండియా శాసనములోని ౧౮, ౧౯, ౨౦ సూత్రాలు తీసుకొనలేదు. ౯, ౧౦ సూత్రాలుకలిపి ఒకే సూత్రముగా చేసినారు. మరియు రెండు చిల్లరమార్పులు చేసినారు. ౭ మంది సభ్యులుండుచోట ౯ మందిసభ్యులన్నారు. ముప్పాతికమంది సభ్యులని అచ్చట ఉంటే ఇచ్చట మూడుపాళ్ళలో రెండుపాళ్ళు అనివ్రాసినారు. ఇక తక్కిన భాగమంతయు తర్జుమాతోకూడినది.

ఈ ప్రజాసంస్థల శాసనమువల్ల ఏమి లాభమనగా ప్రజలద్రవ్యంచే ప్రజాహితానికిగాను పనిచేయునట్టి సంస్థలను రిజిస్టరీ చేయించవచ్చును. దానికిగాను రుసుము ౫౦ రూపాయీలకు మించదు. అంటె ౫౦ కన్న తక్కువగాకూడా ఆయా సంస్థల స్థితిగతులనుబట్టి తీసుకొందురు. రిజిష్టరు అయినతర్వాత సంస్థలను స్వక్రమంగా నడుపవలసివచ్చును. సంవత్సరాని కొకమారు ఎన్నికలు తప్పకుండ కావింపవలెను లెక్కలను సరిగావ్రాయవలెను. వాటి పరిశీలన చేయించవలెను సంస్థకు శాకలు పెట్టరాదు బాకీలు ఉన్నయెడల దావాచేయవచ్చును. కార్యనిర్వాహక సభ్యులు సంస్థల ద్రవ్యాన్ని అపహరించినచో ... అభియోగము తేవచ్చును. సంస్థను సభ్యులలో ... రెండు భాగాల జమలోన్వకొనడానికి వీలులేదు. ఒకవేళ తీసివేసే స్థితివచ్చినట్లేతే అంతవరకు సంపాదించిన సంస్థయొక్క ఆస్తిపాస్తులు అట్టి మరొక సంస్థకీయబడునేగాని సభ్యులుపంచుకొనుటకు గాని, అపహరించుటకు గాని వీలులేదు.

మనరాష్ట్రములో ప్రజాసంస్థలు చందాలుగాని, విరాళాలుగాని వసూలుచేసి స్థాపించిన సంస్థలు సుమారు ౫౦౦ పైగా ఉండును. గ్రంథాలయాలు, వర్తకసంఘాలు, పఠనాలయాలు, భజన మందిరాలు, వ్యాయామ శాలలు, గ్రంథమాలలు, వసతిగృహాలు, అంజుమనులు, పాఠశాలలు, కులసంఘాలు. వైద్యసంఘాలు, స్త్రీసమాజాలు, యువకసమాజాలుమున్నగునవిఎన్నైనవనుకలవు. ఇట్టి సంస్థలన్నియు రిజిష్టరు వెంటనే చేయించుకొనవలెను. ఇవి రిజిష్టరుకానంతవరకు చందాలిచ్చువారు చేయి బిగపట్టితే బాగుండును. ఎందుకంటే మనరాష్ట్రంలో దాతలింకను విరివిగాఉన్నారు అడిగేవారికి ... పలుకుబడి, అధికారము ఉండవలెకాని ఇచ్చేవారికేమిన్నీ లోపముండదు. బ్రిటిషిండియానుండి, అటుబొంబాయి ప్రాంతమునుండి ఇటు మద్రాసుప్రాంతమునుండి వేలకొలది జనులు మనరాష్ట్రములో కాలుపెట్టి యేదోయొక మిషపెట్టుకొని ద్రవ్యమును వసూలు చేయుచుందురు మనరాష్ట్రములోను పైనచూపినరీతి నానావిధాల సంస్థలేర్పడినవి. ఒక్క తెలంగాణాలోనే ప్రతివారము ఎచ్చటనో ఒకచోట గ్రంథాలయం స్థాపించబడినదనియు, ఒకచోట మూయబడినదనియు ఒకచోట గ్రంథాలన్ని అపహరింపబడినవనియు, ఒకచోటగ్రంథాలయముపునరుద్ధరింపబడినదనియు, వార్తలు వినుచుందుము. దీనివలన ప్రజల ద్రవ్యమెంతవ్యర్థమగుచున్నదో ఊహించుకొనవచ్చును. ఈసంస్థలే రిజిష్టరీ అయియుండిన గ్రంథాలయాల గ్రంథాలనపహరించుటకును, వసూలైన చందాల లెక్క మాయచేయుటకును వీలులేకుండును.

ఈశాసనము విద్యాసంబంధమైనట్టి, ప్రజోపయుక్తమైనట్టి, మతసంబంధమైనట్టి సంస్థలకు వర్తించును అని స్పష్టపరచినారు. బ్రిటిషిండియాలో శాసనములోని ౨౦ వసూత్రమును మనవారు తీసుకొనలేదు. ఆసూత్రములోనిట్లున్నది "ఈ క్రింది సంస్థలు రిజిష్టరి కావచ్చును. ధార్మిక (Charitable) సంస్థలు, మిలిటరీ అనాథగాలుర నిధులు, సైన్సు, వాఙ్మయము, లలితకళలు, బోధ, ఉపయుక్త జ్ఞానము, రాజకీయవిద్య వీటియొక్క ప్రచారార్థమేర్పరచిన సంస్థలు, గ్రంథాలయములు, పఠనాలయములు, విచిత్రశాలలు (మ్యూజియం), చిత్రశాలలుమున్నగునవి రిజిష్టరు కావించుకొనవచ్చును" ... మనశాసనములో "విద్యా ... సంబంధమైనట్టి ... " ... వీటియొక్క అర్థము గ్రహించవచ్చును. కావున మన రాష్ట్రములోని గ్రంథాలయములు, వసతిగృహాలు, పాఠశాలలు మున్నగు ప్రజాహితసంస్థలన్నియు రిజిష్టరు చేయించుకొనవలెను అవసరమని ... మనవారు తెలిసి కొని ప్రమాదాలనుకూడా రిజిష్టరుచేయించి బాగుండునని తెలుపుదుము.

సంస్థలకు రిజిష్టరీలేకున్నను అచ్చటచ్చట గొప్పవారైన కొందరు ఇతర అధికారులు బెదరించుచుందురు. కొందరు రిజిష్టరీఅయిన బాహాటముగా బెదరింపరా? వారితో మెవ్వరు తిప్పలుపడుదురు? లేకపోతే పోయింది, వారి బెదిరింపులనుండి రక్షితులమైతే అదేపదివేలు అని తలచువారు చాలామంది ఉండవచ్చును అట్టిభయము అవసరంలేదు. మనం ఏ నియమాలుచేసి దాఖలుచేయుదుమో వాటికే మనం బద్ధులుగా ఉందుము అడ్డంవచ్చిన అధికారికి కాలుపెట్ట వ్రేలుపెట్ట అధికారంలేదు. ఏ అధికారికికూడ ప్రజాసంస్థలో దఖలిచ్చే అధికారం ఈశాసనమియ్యలేదు దావాలు సభ్యులుచేస్తేనే చెల్లును. లేకున్న లేదు. నియమాలనుకూడ అవసరంకొలది మార్చుకోవచ్చును. కావున ప్రజలీ విషయాలలో భయపడ నవసరములేదు

— —

ఇండియా మంత్రి?

సీ నాటకమే బాగుండలేదంటే ఇంకొక చీరకట్టుకవస్తాను అన్నట్లుంది పార్లమెంటులో ఇండియాను గురించి నటనఅంతాను. ఇండియాలో ఏ మైన గడబిడలు అయితే పార్లమెంటువారు ఏదో ఒక ఎత్తువేస్తుంటారు. ఒకరు చెంపదెబ్బపెట్టితే ఒకరు వాపుపొయ్యేఅట్లు కాపువేస్తారు. ఒకరు ఏడ్పించితే ఒకరు ఓదార్చుతారు భారతదేశంలోనివారు ఇంకా ౫౦ ఏండ్లు అనుభవం తర్వాత కూడా ఇంగ్లాండులోని అముక పత్రిక ఏంవ్రాసింది, అముకపత్రిక ఘాటుగా వ్రాసింది అని ఆనందించే వారున్నారు. పార్లమెంటులో లేబరుపార్టీ బలంగావుంటేనేమి, టోరీలుంటేనేమి, కాన్సర్వేటివులుంటేనేమి, లిబరల్ వారుంటేనేమి అందరున్నూ ఇండియా విషయంలో ఒకటే అభిప్రాయం కలవారని దృఢంగా నమ్మండి జట్లండు కొంచం దుడుకుమనిషి అని మెత్త అమెరీని ఇండియా సెక్రటరీగా ఏర్పాటుచేస్తే మన ఇండియాలో చప్పట్లుకొట్టినవారు చాలమంది ఉండిరి. ఇప్పుడు అనుభవమైంది మరల అమెరీదొరనుమార్చి హోరుసావుదొరను కార్యదర్శిగా ఏర్పాటుచేస్తారని వదంతి వ్యాపించింది ఎవ్వరువచ్చినా ఒకటే. భారతీయులకు ఆమాత్యులతో ప్రసక్తియుండనేరదు. ఆత్మశక్తిపై ఆధారపడియుండవలెనేకాని ఒకరి విచ్చంపైన ఆధారపడేజాతికి "నిష్కృతిర్నవిధీయతే"

—

బహిరంగలేఖకు సమాధానము

శ్రీయుత కె నరసింహరావు సూర్యాపేటగారికి తాము గతగోలకొండపత్రికలో నాపేర ఒకబహిరంగలేఖ ప్రకటించియున్నారు కాని తమ యీ పేరుబట్టమాచిన నో తమరుకర్తవదినూ డా తెలియకున్నది కనుక దయచేసితమ యింటిపేరును మీ పేరును వాడుకలోనున్నట్లు వివరంగా తెలుపగోరుచున్నాను

ఇట్లు

యామా రామనర్సయ్య

వర్తకసంఘకార్యదర్శి

—

డా. సి.ఆర్ రెడ్డిగారి షష్టిపూర్తి మహోత్సవము

విరాళములు

ఆంధ్రవిశ్వకళాపరిషత్తు రిజిస్ట్రారు గారు ౧౩ వ నవంబరు ౧౯౪౦ వ తెదివాటి ఒకలేఖలో డా సి.ఆర్ రెడ్డి గారి షష్టిపూర్తి మహోత్సవమునకు ఇంతవరకు మొత్తము రు ౫౯౨౭-౧౨-౦ విరాళములు వసూలైనట్లుప్రకటించిరి అందులో శ్రీయుత బి రామచంద్రారెడ్డిగారు రు ౨౦౦౦ను ఆంధ్రక్రిష్టియన్ కాలేజి (గుంటూరు)ప్రిన్సిపాలు, ప్రొఫెసర్లువిద్యార్థులుకలిసి రూ ౧౫౨౫ ను, వాల్తేరు యూనివర్సిటీ హాస్టలుసభ్యులు రూ ౧౧౭౭ను పర్లాకిమిడికాలేజి రూ ౧౦౦ను ప్రొఫెసర్ సైలెక్వర్ సేను రూ ౧౦౦ను దివాను బహాదూరు ఎస్ ఎల్ కాజీగారు రూ ౧౦౦ను, జస్టిస్ పి వెంకటరమణారావు నాయుడుగారు రు ౧౦౦ను యిచ్చియుండిరి విరాళాలిచ్చినవారికి రిజిస్ట్రారు గారు కృతజ్ఞతతెల్పినారు

—

హైదరాబాదు బజారు ధరలు

— —

తేది ౧౩—౧౧—౪౦ ఫ

పల్లా ౧కి ౧౨౦ శేర్లకొలతము

కొరలన్ని హాలీశే

బియ్యము	పల్లా ౧కి ధర రూ	అ	పై
కిచిడీసాంబర్లు	౨౦	౯	౦
సంబర్లు	౧౯	౯	౦
ఢిల్లీభోగాలు	౧౯	౯	౦
రాంసాగర్లు	౧౯	౦	౦
నానక్రాం	౧౯	౬	౦
ఆర్కాటి	౧౯	౦	౦
కోనామణి	౧౮	౪	౦
బుడుములు	౧౪	౯	౦
దేశావర	౧౫	౯	౦
గోధుమలు	౧౩	౦	౦
బన్సీ	౧౩	౯	౦
జమ్మకీ	౧౯	౦	౦
పోటియా	౧౩	౦	౦
ఎర్రగోధుమలు	౧౩	౪	౦
జొన్నలు	౯	౯	౦
తెల్లజొన్నలు	౯	౯	౦
పచ్చజొన్నలు	౭	౪	౦
ఉడికట్టుజొన్నలు	౭	౯	౦
శనగలు	౧౩	౬	౦
కందులు	౯ ౧౨ ౦ నుంచి		
	౧౦ ౯ ౦ వరకు		
మినుములు	౧౧	౧౨	౦
అంకలు	౧౨	౦	౦
సజ్జలు	౯	౪	౦
కుసుములు	౭	౪	౦
పప్పు			
శెనగపప్పు	౧౩	౯	౦
కంది ,,	౧౫	౦	౦
నీరశనగ ,,	౧౯	౦	౦
౼౦కి ,,	౧౩	౧౨	౦
మినప ,,	౧౭	౦	౦
పెసర ,,	౧౭	౯	౦
బెల్లము	౧౨	౦	౦
ఉప్పు	౧౨	౦	౦
ఉల్లిగడ్డ	౧౬	౯	౦
తెల్లచమగు	౧౨ నుంచి ౨౦ వరకు		
చక్కెర మూటము (౪౦ శే)			
జావా ,, ,,	౧౪	౦	౦
బొంబాయి ,, ,,	౧౩	౧౪	౦
మద్రాసు ,, ,,	౧౩	౧౫	౦
నిజామాబాదు,, ,,	౧౩	౧౨	౦
ఎర్రచక్కెర , పల్ల	౧౬	౨	౦
దంపుచక్కెర,, (౪౦ శే)	౧౬	౧౨	౦
ఎల్లిగడ్డ ,౧౨శే	౩	౨	౦
అల్లం ,, ,,	౧	౧౨	౦
మాటము ౧౨ శే			
కొబ్బెరనూనె	౪	౯	౦
కుసుమనూనె ,,	౩	౯	౦
నువ్వులనూనె ,,	౨	౧౩	౦
వేరుశెనగ నూనె ,	౨	౧౪	౦
పుంటీనూనె ,,			
కిరోసిన్ (గ్యాస్),, డబ్బా ౧ కి			
నెయ్యి దిమాణము ౪౦ శే			
బిదరుకొయ్య ,, ,,	౪౨	౦	౦
తెలంగాణా ,, ,	౪౦	౦	౦
వనస్పతి డబ్బా ౧ కి౧౧	౨	౦	
బంగారు తు ౧ కి	౪౯	౧౨	౦
వెండి ౧౦౦ తు	౭౯	౧౨	౦
తు ౧కి	౦	౧౧	౨
సవరన్ ౧ కి కల్దారు రూ	౨౯	౪	౦
మారకం			
హాలీకి కల్దారు	౧౬	౧	౦
కల్దారుకు హాలీలు	౧౫	౧౫	౦
ఆముదాలు ఒస్త్రా	౧౧	౪	౦
వేరుశనగ	౯	౪	౦
బుడ్డలు పల్లా౧కి	౯	౭	౨
పప్పు పల్లా౧కి	౧౨	౦	౦

గమనిక. —

— —

ధరలు వీలైనంతవరకు సరియైనవిగా తెలుపబడును. అయినను ఏదైన పొరపాట్లుండిన దానికి పత్రికవారు బాధ్యులుకారు. ఈ నగరాలలో జిల్లాలలో వ్యాపారపు పేటలలోని గొప్పవర్తకులు తమదుకాణములప్రకటనలు మా పత్రికలో వేసికొనినవారి వ్యాపారాభివృద్ధి మంచిప్రచారము కలుగును

— —

సారంగధర నాటక ప్రదర్శనము

యుద్ధ సహాయార్థమై

హైదరాబాదు (దక్కను) ...

యుద్ధ సహాయార్థమున్ను, చాదర్‌ఘాట్ బాలభటసంఘ భవననిర్మాణము కొరకున్ను సర్, టి.జె. టాస్కర్ లేడీ టాస్కరు గార్ల సమక్షమున తెలుగులో "సారంగధరనాటకము ఆమెచూర్ అసోసియేషనువారిచే రడ్డీహాస్టలునందు, శనివారము ... రాత్రి ... గంటలకు ప్రదర్శింపబడును. అభిరుచిగల ప్రేక్షకులు వచ్చి ప్రదర్శనము జయప్రదము గావింపవలయును. స్త్రీలకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయబడును టిక్కట్లు "... నారాయణగూడ" యందున్న శ్రీయుత బి. యస్. గరుడాచారిగారియొద్దగాని, చాదర్‌ఘాటు బాలభటుల అసిస్టెంటు కమీషనరుయొద్దగాని, నారాయణగూడ వై.యమ్. సి.యే. సెక్రటరీ గారియొద్దగాని కే.యి.యస్. ... లోని ... జి. అయ్యంగారియొద్దగాని దొరుకును.

ఇట్లు
రాజాబహద్దర్ వేంకటరామారెడ్డి,
చాదర్‌ఘాట్ బాలభట సంఘ కార్యదర్శి

గద్వాల

వృద్ధవివాహం వ్యర్థమైంది

(ఒక విలేఖరి)

ఈ సంస్థానంలోని ధర్మవరం అనే గ్రామములో ౭౦ యేండ్ల మహావృద్ధుడొకాయన కొద్ది రోజులక్రిందట భార్యనుగోల్పోయి వయస్సేమో ముదిరిపోయింది కదా ఆ వేళ ఆలోచన లేకుండా మళ్లీ పెళ్లిచేసుకోవడానికి పూనుకొన్నాడు. రాజుతలిస్తే దెబ్బలకేమి కొదువ అన్నట్లు ధనవంతుడు ... పిల్లలేకరువవుతారా. అన్నట్లు ఆయనకు చాలామంది కొడుకులు కూతుళ్లు మనుమలు మునిమనుమలుకూడా వున్నారు ఉన్నా ఆయన వెనుతీయలేదు డబ్బులక్కమా పేటప్పటికి వచ్చేముసలివానికికూడా సంసిద్ధం అని చెప్పి యీకాలంలో పెళ్ళిచేస్తారు కొత్త అల్లుండ్లోనే ఉండే సామాన్యగృహస్థునియింట్లో తనకుమార్తెను యివ్వడానికి అంగీకరించాడు ముహూర్త నిశ్చయంకూడా జరిగింది కాని ఆ సంగతి తెలిసి ఆవూళ్లోని హిందువులు ముస్లిములుకూడా ఈ ఘోరాలనిసహించలేక ముసలివానిమీద ... రాని ఆగ్రహం వహించారు. నీ చిన్న పిల్లను పెండ్లాడి దీనిగొంతుకోయవద్దుఅంటు నయానాభయానాకూడా చెప్పిచూచారు, అతడు ససేమిరా వినలేదు. పిల్లతండ్రికికూడా యీ ప్రయత్నం మానుకోమని చెప్పిచూశారు అతడు వినలేదు డబ్బుమీద మరాశవల్ల సరేదీనికి ఇదికాదు ఉపాయం అవూరి పెద్దలంతా యేదోకూడబలుక్కొన్నారు. అందరూ చందాలువేసుకొని కొంత మొత్తం పెద్ద మొత్తమే స్వీకరించారు. పెళ్ళిరోజున ముసలిపెండ్లికొడుకు పెండ్లినిమిత్తం పెండ్లికూతురు యింటికివెళ్లాడు ఆసమయానికి సరిగా అ పెద్దలం

వికారాబాదులో ...

హైదరాబాదు, నవంబరు ...

ఇది వికారాబాదు ... ప్రాంతాలనుండి ... ముఠాలను ... బయల్దేరి ... గ్రామములో జరుగుచున్నవి కొన్ని గ్రామాలలో బందిపోటులుకూడా జరిగినట్లు తెలియుచున్నది, వెలుగుబెడుగురు దుండగీండ్రు బృందగా చేరి తుపాకులతోను, బాకులతోను కత్తులతోను సైకిళ్ళమీదపోయి గ్రామములోని ధనవంతులఇండ్లమీదపడి భయపెట్టి దోచుకొనుచున్నట్లు వినవచ్చినది. కొన్ని చోట్లఇండ్లను కొట్టులను నిప్పుఅంటించుచున్నట్లుకూడా తెలియుచున్నది. వికారాబాదులోని అకుల పరమయ్య దుకాణమునకు ఎవ్వరో అగ్గిపెట్టిరి. అది తగులబడిపోయినది. దాదాపు ముప్పది వేలరూపాయల నష్టము కలిగినది. ప్రజలందరూ భయభ్రాంతులై యున్నారు.

— ఆంధ్ర పత్రిక.

దరు కొమ్మిచేసినయింట్లో చొరబడి పెండ్లికొడుకను ఒలవంతంగా ఎక్కడికో తీసుకొనిపోయివిడిచారు పసుపుగుడ్డలతోనుండిన అవధుపును ఆ దేముహూర్తంలోనే ఆ దేవూరిలోనే ఒక గౌరవకుటుంబానికి జెందిన ఒకయువకునకిచ్చి వివాహం చేశారు ముసలిపెళ్ళికొడుకు మళ్ళీ తిరిగివచ్చి చూచేసరికి పెళ్లిపూర్తి అయివున్నది యేమిచేయడానికి పాలుపోలేదు ఘుమఘుమలాడుతు నాకు నష్టపరిహారం యిస్తేనేగాని నేనిక్కడనుంచికదలనని వచ్చికూర్చున్నాడు అందుకువారు సంసిద్ధులుగా లేవున్నారాయెను చందాధనంలో కొంత అముసలివానికిచ్చివేసి మిగతాధనంతో గొప్పవిందుకూడాచేశారు.

చిన్న రాజ్యముల స్వాతంత్ర్యోద్ధరణ

బ్రిటను యద్ధాశయము

చర్చిల్ గారి ఉపన్యాసము

లండను నవంబరు ౯

లండను మేయరుగారి సంగీత విందు సందర్భమున బ్రిటిషుప్రధాని చర్చిల్ గారు యీక్రింది రీతిగా ఉపన్యసించిరి

బాహ్యప్రపంచమంతయు బ్రిటిషువిజయమునే వాంఛించియున్నది ఇదివరలో బ్రిటిషుబలమునుగూర్చి లోకము సరియైనమదింపు వేయలేకు ఇప్పుడు బ్రిటిషుబలమును సరిగాలోకము గ్రహింపగల్గుచున్నది ఐరోపాఖండములో అనేక చిన్నరాజ్యాలు పరాజితములై బానిసరాజ్యాలుగా పడియున్నవి బ్రిటిషువారెన్ని విమానదాడులను అనుభవించుచున్నను ఎన్నికష్టనష్టముల పాలైయున్నను పరాజితములైన ఆచిన్నరాజ్యాలను పునరుద్ధరించు సంకల్పము నుమాత్రము మరచియుండుటలేదు, ఆరాజ్యాలవారు చాలమంది ఇప్పుడు బ్రిటిషువారితో కలసి పోరాడుచున్నారు

ఏరాజ్యాల రక్షణార్థమై బ్రిటిషువారు కత్తిగట్టి యుద్ధమునకుదిగిరో ఆరాజ్యాలవారందరును నేడు బ్రిటిషుపక్షాభిమానులైయున్నారు ఆస్ట్రియా జెకోస్లోవేకియా, పోలండు, నార్వే, హాలండు బెల్జియం, ఫ్రాన్సుయిప్పుడు దండెత్తబడుచున్నగ్రీసు, ఈరాజ్యాలనన్నిటిని రక్షించుటకు మనముకృషిచేయవలెను, వాటినిమనము రక్షింపగలము,

బ్రిటిషుఆయుధసంపద

ఇంగ్లండుకు ఆయుధసామగ్రి సప్లయిలుఅమెరికానుండి ఎప్పుకచేయబడునని అమెరికాలోని రిపబ్లికను పార్టీ నాయకులగు విల్కీగారు వాగ్దానముచేసినందుకు మేమెంతయు ఆనందభరితులమైతిమి అమెరికాలోని ఫ్యాక్టరీలలో తయారగు ఆయుధసామగ్రిలో పెద్దభాగమును బ్రిటిషువారు కొనుక్కొనవచ్చుననియు సప్లయిచేయబడుననియు అమెరికాప్రెసిడెంటుగారగు రూజువెల్టుగారు వాగ్దానముచేసిరి వారికి మాఅభినందనములను సమర్పించుచున్నాము ఇంగ్లాండులోకూడ మనఆయుధసాధనసామగ్రిని ఇదివరకుకంటె ఎక్కువగా ఉత్పత్తిచేయుచన్నాము, బ్రిటిష్కార్మికులను శాస్త్రవేత్తలును మరింత ఎక్కువకట్టుబాట్లతో పనిచేసినయెడల మనఉత్పత్తి ఇంతకంటెను ఎక్కువకాగలదు,

అమెరికానుండి ఇంగ్లాండుకు ఇంతవరకును చాలాసామగ్రి సప్లయిచేయబడినది కానిఅమెరికానుండి అట్లాంటిక్కు మహాసముద్రమార్గముల మీదుగా ఇంగ్లాండునకు నావలురాకుండ ఆసముద్రమార్గముల అరికట్టవలెననియు, ఆమార్గముల మీదవపోవుచుండు నావలపై బాంబులువేయవలెననియు జర్మనువిమానములు యత్నించుచున్నవి, కాని సముద్రమార్గసర్వాధికారమును బ్రిటను వహించియుండవలెను అదియే ఇంగ్లండునకు విజయసాధనము

ఇంగ్లండుముందుగా దండెత్తనిదెందుకు

శత్రురాజ్యముపై ఇంగ్లాండు ముందుగాదండయాత్ర సాగింపకపోవుటకు కారణమేమనగా ఇంగ్లాండులోని ఆయుధకర్మాగారములన్నియు ఆయుధసాధన సామగ్రులను విరివిగాయుత్పత్తి చేయగల సామర్థ్యమును యుద్ధమారంభమైనదాదిగా ఈరెండువసంవత్సరములలోమాత్రమే పొందగలైను యుద్ధారంభములో నెలకొల్పబడిన యంత్రాగారములు యిప్పుడుపనిచేయగల్గుచున్నవి ఆయుధసామగ్రియుత్పత్తిని ప్రారంభించిన 4 సంవత్సరములకుగాని బ్రహ్మాండమైన యుద్ధస్థితిలోనికి తీసికొనిరాజాలము అట్టిగరిష్టపరిమాణసామర్థ్యము ... జర్మనులు ఇదివరకే సాధించియుండిరి

బిటిష్సైన్యమునకింకను ఆయుధ సాధనమును సమకూర్చవలసియున్నది బ్రిటిష్సైన్యమునకింకను శిక్షణమొసంగవలసియున్నది అన్నిటికంటెను ముఖ్యముగా బ్రిటిష్విమానదళము సంఖ్యాబలములో శత్రువులకంటె మించవలసియున్నది బ్రిటిష్కార్మికులను శాస్త్రవేత్తలను కలిసి కృషిచేయుటవల్ల యీబ్రిటిష్ఆయుధసామగ్రి యుత్పత్తి అధికముకాగలదు

చిన్నరాజ్యాలస్వాతంత్ర్యమును పునఃప్రతిష్ఠించుటయును లోకశాంతిసౌఖ్యము కును ఇంగ్లాండుపోరాడి విజయలక్ష్మిని చేబట్టగలదు కనుకనేటినుండియు ఇంగ్లండు అత్యధికబలముతో పోరాడగలదు ఇంగ్లండు యీయుద్ధములో అపారభారమువహించుచున్నది అట్లయ్యును తనశక్తికొలది గ్రీసుకుకూడా సాయముచేయుగలదు, ఇటాలీయనుల పేరు ప్రఖ్యాతులకు అవమానమును కల్పించుచున్న ముసోలినీ చేయుచున్న అపచారములకన్నింటికిని ఆతడుచేయుచున్న ద్రోహములకన్నిటికిని ప్రాయశ్చిత్తము జరుగకతప్పదు

గజానన వ్యాయామశాల

వార్షికోత్సవము

హైద్రాబాదు దక్కను, నై ౧౧

౧౧ నై శుక్రవారమునాడు హైదరాబాదునగరములోని పచ్చబావివద్ద అవరణలోని గజానన వ్యాయామశాలయొక్క వార్షికోత్సవంజరిగెను రాజాబహద్దరు వేం. రామారెడ్డిగారుఅధ్యక్షులుగా ఎన్నుకైయుండిరి కాని వారికివసతికలుగనందున యింకొకరు అధ్యక్షతవహించిరి సాయంత్రము 4 గంటలనుండి రాత్రి ౭ గంటలవరకుజరిగెను, హూతూతూఆట పందెములుజరిగెను కుస్తీలుజరిగెను ఈపోటీలలో గెలిచినవారికి బహుమతులిచ్చిరి

సురవరము ప్రతాపరెడ్డిగారు ఆరోగ్యము వ్యాయామం అనువిషయాన్ని గురించి సుమారు గంటసేపు ఉపన్యసించిరి వారిఉపన్యాససారాంశమిట్లుండెను

ప్రాచీనంలో శ్రీకృష్ణునితో కుస్తీపట్టిన చాణూరాదిమల్లులు ఆంధ్రులే ఆకాలంధర్మకాలం ఇద్దరుకుస్తీపట్టితే ఓడిపోయినవారి సైన్యమంతా రాజ్యమంతా ఓడిపోయినట్లే లెక్కపెట్టేవారు రెండు ఏండ్లక్రిందట విశ్వనాథనాయకుడను ఆంధ్రరాజు పంచపాండ్యులపై యుద్ధానికిపోతేచాలామందిసైనికులు హతమైనారు వారి వితంతువులు విశ్వనాథునితో మొరపెట్టుకున్నారు అప్పుడానాయకుడుపంచపాండ్యులకిట్లుసందేశమంపెను మీరునేను పోటీదార్లము మధ్యనకూలి సైనికులు చావవలసినపనిలేదు మనమేద్వంద్వయుద్ధంచేశాము ఎవ్వరోడితే వానిరాజ్యం గెలిచినవారిది సరేఅంటేసరేఅన్నారు అవతలివారున్ను ధర్మపరులే అయ్యానీకొక్కడవు మేముఅయిదుమందిమి మాలోఒకరమే మీతో యుద్ధంచేస్తామని ఒకర్ని నిర్ణయించినారు ద్వంద్వయుద్ధంలో పాండ్యుడేవచ్చినాడు మిగతానలుగుర్ని చూడే సన్యాసులై అప్పటినుండే వెళ్ళిపోయినారు కోడిరామమూర్తిగారు ఆంధ్రులు అతడు ఇంగ్లీషు పైల్వానైన "పాండో" అనేఅతనిపై సవాల్ వేసెను అతడురాకపోయెను రామమూర్తి జగజ్జేకమల్లుడు, అతనితోవ్యూ డేగామా అనుడు జగజ్జేకవీరుడన్న సంగతి అందరికిన్నితెలుసును ఒకసారి న్యూయార్కులో ప్రఖ్యాతమైనవాడని ఒకచిటికలో చిత్తుచేసెవారవేను వీడుపెద్దపులిరా నాయినాఅని బొబ్బరించుకుంటూ జబిస్కో పారిపోయెను ఈరానీలఅడువారు మగవారితో కుస్తీపట్టివారినోడగొట్టుతారు

హిందూస్థానంవారు ఎన్నోవిషయాలుకనిపెట్టినారు పాశ్చాత్యులు కనిపెట్టినవాటికన్నిటికిని చాలాఖర్చుకలదు మనంకనిపెట్టినవాటికంతా దమ్మిడీఖర్చులేదు మనఆటలు, వ్యాయమాలు, యోగాసనాలుఅట్టివే సాండో డంబెల్ వగైరాలు హాకీ, టెన్నిసు ఆటవస్తువులన్నీ చాలాఖరీదుచేయును మనదండాలు, బైఠకులు, మనముగ్దరులు, ఇవన్నీ ఖర్చులేనివస్తువులు ఎవరుపట్టితేవారు ఎక్కడపట్టితేఅక్కడ చేసుకోవచ్చును పీటితోనే సిద్ధమైన గామాగారు లండనులో వివిధదేశాలనుండివచ్చిన మస్తైపైల్వానులను వరసగా రెండు నిముసాలలోకొట్టాను రండీఅని గర్జించేసరకు వారంతా పల్లులవలెఅణగిపోయియుండిరి, మనం యోగాసనాలను విరివిగా ప్రచారంచేయవలెను మనవారుకనిపెట్టిన యీయోగాసనాలవల్ల కేవలం శరీరబలమే కాకుండా మేధస్సువృద్ధి అవుతుంది రోగాలెన్నటికిన్నిరావు ఆంధ్ర హాకయోగిరొకడు పోటాసియం సైనైడ్ అనేవిషాన్ని ఒకఔన్సు మేరకు త్రాగిగా సర్.సీ.వి.రామన్ చూచి దిగ్భ్రమనొంది "అయ్యా, దీనిలో ఒకముక్కమాత్రమేచాలు ఒకమనిషిని తక్షణమే చంపేదానికి, మీరుఒకఔన్సు త్రాగినారే మీకుమంగరమాత్రం వ్యర్థమైంది" అన్నారు పూర్వంహిందూముసల్మానుల కొట్లాటలులేవు డెను రామమూర్తిశిష్యుడుగామా, గామాశిష్యులలో హిందువులున్నారు గామానుపాటియాల మహారాజు పోషించుచున్నాడు ఎవ్వరైతే హిందుముస్లింవిభేదాలను బోధింతురో వారినితేళ్ళను పాములను పరిహరించినట్లుగా పరిహరించండి- అందరును ఐకమత్యంతో ఉండండి- మనదేశజనుల ఆయుర్దాయం ౨౫ సంవత్సరములే ఇంగ్లాండులోజనులు సగటున ౭౫ ఏండ్లుజీవింతురు-కావున మనకు వ్యాయామముయొక్క అవసరంఎంతఉందో చూడండి- మనంమనస్త్రీలను రక్షించుకోలేకుండా అయిపోయినాము- కావున పురుషులకంటే స్త్రీలకు ఎక్కువగావ్యాయామంఅవసరం వారు ఆత్మరక్షణచేసుకునేటట్లు సిద్ధంచేయవలెను"

ప్రతాపరెడ్డిగారి తర్వాత కార్యదర్శిగారు నివేదికనుచదివిరి-

తర్వాత కృష్ణస్వామిముదిరాజుగారు ఇంతను బలహీనముగానున్నందున ౧౫నిమిషాలకాలము హిందీలోఉపన్యసించిరి-మనము శ్రీకృష్ణబలరామ, భీమసంతతివారమనియు, ఆరోగ్యంసర్వప్రధానమైనదనియు , ప్రాచీనములో ప్రతిమాటయు తనపిల్లలను భీమార్జునబలరాములవలె బలాఢ్యుడవుకమ్మని దీవించుచుండిరనియు నుపన్యసించిరి"

బ్రిటను యుద్ధములో భారతదేశ స్థితి

కేంద్ర శాసన సభలో చర్చ

భారతశాసనసభయగు అసెంబ్లీలో ఇపుడు బడ్జెటునుగూర్చి సామాన్య చర్చ (అనగా విడివిడి గాఒక్కొక్క పద్దునుగూర్చిగాక మొత్తము బడ్జెటుపై చర్చ) జరుగుచున్నది. అందులో ఇండియా ప్రభుత్వమువారు యుద్ధపుఖర్చులకై ఎక్కువపన్నులను విధించినందుకు తీవ్రమగు ఆక్షేపణలు చేయబడుచున్నవి. అందు రెండవరోజు చర్చ నవంబరు ౧౫వతేదీనివారు అబ్దుల్ ఖయూంగారు అంతకుముందురోజురాత్రి పూర్తిచేయకయుంచిన ఉపన్యాసముతో ప్రారంభమయ్యెను.

హిందూ ముసల్మానులమధ్యభేదతంత్రము

అబ్దుల్ ఖయూంగారు వైస్రాయిగారు భారతీయనాయకులనందరిని పిలిచిమాట్లాడినవిధము చూడగా బ్రిటీషువారు కేవలము ఈదేశములో హిందువులను ముసల్మానులను ఒకరిపైనొకరిని ఉసికొల్పుటయేపద్ధతిగా పెట్టుకొన్నట్లు కనిపించగలదని చెప్పిరి.

యూరపియనసభ్యుడగు గ్రిఫిత్సుగారు కాంగ్రెసు పార్టీసభ్యులఉపన్యాసములనువినగా ఏమాత్రమువాస్తవస్థితిని గమనించకుండుటయు, అతికఠినహృదయముతో బేరమాడుటయు కనబడుచున్నవనిరి. అందుకు సభలో "లేదు, లేదు" అను కేకలు లేచెను. గ్రిఫిత్సుగారు తనఉపన్యాసాన్ని సాగించుచు, చాలముఖ్యసమయములో అసెంబ్లీ సమావేశానికిరాకుండా ఈకాంగ్రెసువారు ఇపుడు ఏమిమార్పు జరిగినదని ఈప్రకారముగా గెత్తుకొనిరావలెనుఅని ఆక్షేపించిరి. ఇదంతయుపన్నుల భయంవల్లగాదాయని ఎత్తిపొడిచిరి. బ్రిటను జయించినా, జర్మనీజయించినా, భారతదేశభవిష్యత్తుకు భేదమేమియుండదని అబ్దుల్ ఖయూంగారు నమ్ముచున్నారాయనిఅడిగిరి. అందుకు అబ్దుల్ ఖయూంగారు, అవును, ఎవరుగెలుస్తేమాకేమి? ఫార్సీలో రెండుచరణాలున్నవి. అందులోకదా చెప్పినట్లు, అన్నలులోపలప్రవేశించినా, గాడిదెలుబయటికిపోయినా ఏమిభేదంలేదు." అనివెంటనే జవాబిచ్చేసరికి సభలో గొల్లుననవ్విరి.

తర్వాత గ్రిఫిత్సుగారు హిట్లరుజయిస్తే భారతదేశాన్ని వదలిపెట్టునా, ఈదేశము పూర్వచరిత్రయంతయు, విదేశీయులు ఈదేశపుసంపదచే ఆకర్షింపబడిచేసినదండయాత్రల సమాచారమేగదాయని చెప్పేవరకు, సభలోఅనేకులు మీరుచేసినది మాత్రముఅపనేకదా—అనిఎత్తిపొడిచిరి. అందు గ్రిఫిత్సుగారు వాదానికైతాను అమాటను ఒప్పుకొందునుకొని భారతదేశపునిజమైన అభిప్రాయము కాంగ్రెసుఅభిప్రాయముకాదనియు, అభిప్రాయము జర్మనీపరిపాలనగాని ఇటలీపాలనగాని భారతదేశముపోయిన ౧౫౦ ఏండ్లలోఅనుభవించినదానికంటె చాలకఠినతరముగనుండగలదనియు తలచుచున్నగనియుచెప్పిరి. వెంటనేసభ్యులఅనేకులు "లేదు భేదములేదు" అనికేకలు వేసిరి.

యుద్ధానికిముందు భారతదేశాభిప్రాయమును కనుగొన్నారాఅను ఆక్షేపణకు గ్రిఫిత్సుగారు సమాధానమిచ్చుచు, సామాన్యప్రజలు యుద్ధంశాంతి విషయాలను నిర్ణయించేదేశాలు లేవనిచెప్పిరి. పోనీ ఈవిషయాలలో ఇండియాప్రభుత్వమువారి అభిప్రాయమునైనా అడిగికనుకొన్నారని గ్రిఫిత్సుగారిక నమ్మకమేనాఅని అనీగారడుగగా, గ్రిఫిత్సుగారు ప్రభుత్వరహస్యాలు తమకుతెలియవనిరి.

సామ్రాజ్యంలో ఇతరదేశాలలో భయముతో జనులు రోజులుగడుపుచుండ భారతదేశంలోశాంతియున్నదనిరి ఏమిశాంతి, గోరిలో ఉండేశాంతి.—అని అసఫాలీగారు ఆక్షేపించిరి.

సంతానంగారు

సంతానంగారు ఉపన్యసించుచు, బ్రిటిషుప్రభుత్వమువారు యుద్ధములో భారతదేశంనుండి రావలసినసహాయమును రాబట్టుకొనుటకై భారతీయులకు ఉత్సాహముకలిగించలేదనిఆక్షేపించిరి. బ్రిటిషుసామ్రాజ్యంలోని దేశాలలో భారతీయులకెట్టిగౌరవము చేయుచున్నారు. అసంగతని తానుప్రత్యేకంగా పరిశోధించితిననియు, భారతదేశాన్ని ఏవిధంగాను చేవారికి భారతదేశంలో ఆవిధమైన అధికారాన్నిమాత్రమే చూపించేటట్లుచేయుటకై తానొకశాసనమును శాసనసభలో ఆమోదింపజేయుటకు పెట్టితిననియు సంతానంగారుచెప్పిరి. కాని కాంగ్రెసుపార్టీవారు అసెంబ్లీసభకు రానికారణముచే అశాసనము ఆమోదించబడలేదనిరి. దానినామోదించియుండినచో ప్రాచ్యదేశాలప్రతినిధుల సభకువచ్చినసభ్యులలో చాలమంది భారతదేశంలో అడుగుపెట్టజాలక పోయియుండెడివారనిరి. ఏఏదేశాలలో భారతీయులు తమతమవృత్తులను సాగించుకొనుచుండుటకు ఆటంకములున్నవో ఆయాదేశాలవారలను భారతదేశంలో తమవృత్తులను సాగించుకొననీయకుండునట్లు చేయబడునవనిరి.

గ్రిఫిత్సుగారులేపినఅంశాలకుసంతానంగారు జవాబిచ్చుచు, ఇది భారతదేశయుద్ధమగునా, కాదాయని గ్రిఫిత్సుగారు అడిగినారనియు, అందుకుసమాధానము గ్రీసును యుద్ధమునుండి సాధ్యమైనంతకాలము రక్షించెదమని చర్చిల్ గారుచెప్పినప్రకటనలో మావలసినదనియుచెప్పిరి. యుద్ధములో ప్రవేశించకుండుట గ్రీసుకును టర్కీకిని, ఈజిప్టుకును క్షేమకరమగుచో భారతదేశమును యుద్ధములో ప్రవేశించుట అవసరమనిగాని, మంచిదనిగాని మేముభావించవలెనా? అని సంతానంగారడిగిరి. ఈయుద్ధములోపోరాడుట భారతీయులకు అమెరికావారికంటె ముఖ్యతరమైనవిధమా? భారతదేశానికి జపానుశత్రువు కనూ గొప్పశత్రువు—అయినను భారతదేశమును చైనాయుద్ధంలోకి బలాత్కారముగ చేర్చుకొం

డుటలో ఇంగ్లాండువివేకముచే చూపవది— అట్లయినపుడు యూరపుఖండపుయుద్ధము విషయములో భిన్నపద్ధతినేల అవలంభించవలెను?

భారతదేశరక్షణ సాధనముల నిర్మాణమునకు అనేకసంవత్సరములుపట్టునని గ్రిఫిత్సుగారుచెప్పినమాటకు సంతానంగారు సమాధానమిచ్చుచు, ఎట్టిఉపద్రవము వచ్చినప్పుడుగాని పోరాడుటకు తగినయంత్రములను భారతదేశములో అమర్చినారా? ఉదాహరణార్థము, భారతదేశంలో నౌకానిర్మాణమును వృద్ధిచేయుటకు తగినచర్యను గైకొనినారా?

సంతానంగారు తాను ఒకసంవత్సరము క్రిందట సైనికులకోసంగడివచ్చుటను వారలకు యుద్ధము ముఖ్యముకాదనియు వారి ప్రయాణము ఆహారమునియు. అట్టిభారతీయసైనికులకు బ్రిటనుఏమిచేయుచున్నదనియు, ఈజిప్టులో ప్రస్తుతంపడు కొన్ని బ్రిటను భారతదేశపు వేరుపెనగగల నేమిచేసినదనియు— ఆక్షేపించిరి.

అబ్దుల్ ఖయ్యూంగారు డెన్మార్కులోగాని, బెల్జియంలోగానియున్నచో, ఈ అసెంబ్లీసభలో మాట్లాడినట్లు గావారినిమాట్లాడనిత్తురా—అని జేమ్సుగారుఆక్షేపించిరి— అందుకు సంతానంగారు సమాధానమిచ్చుచు అసెంబ్లీసభలో కొద్దిమందిని ఏమిమాట్లాడనిచ్చిన నేమిప్రయోజనమని

రి— ఇదేఉపన్యాసాన్ని అసెంబ్లీవెలుపల చేసినట్లయితే, [illegible] కాంగ్రెసు పార్టీసభ్యులు [illegible] పోయినచోటికి పోవున్నారనిరి. కాంగ్రెసు సభ్యులలో [illegible] కాంగ్రెసుపార్టీకి అనుకూలముగా [illegible] భావములేదనిరి. [illegible] శత్రువును ప్రతిఘటించు [illegible] కాంగ్రెసుపార్టీవారు మెచ్చుకొనుచున్నారనిరి. తుదకు సంతానంగారు "మీ స్వదేశాలలో ప్రజాస్వామికాభిమానులగను, బయటిదేశాలలో నియంతలగను ఉండకూడదు" అని బ్రిటిషు ప్రభుత్వానికిఅని సూచించిరి.

భారతదేశపు బడ్జెటుమీదిన సామాన్యచర్చ మూడవరోజు అను నవంబరు౧౬వతేదీన యుద్ధములో భారతదేశస్థితినిగూర్చి చర్చజరిగెను.

సర్ హోమిమోడిగారు ఉపన్యసించుచు కాంగ్రెసువారు బ్రిటను ఇంకను సామ్రాజ్యతత్వమునువదలలేదు, అను ఆక్షేపణకు సమాధానమిచ్చుచు, సామ్రాజ్యతత్వము అనేదొకటేనే వృత్తమైయున్నదనిరి. అందుకు సత్యమూర్తిగారు అసంగతముగ గ్రిఫిత్సుగారికడగడి—అనిరి— "ఈ యుద్ధము తర్వాత క్రొత్తఇంగ్లాండు, క్రొత్తసామ్రాజ్యలక్షణము ఉద్భవించగలవు" అని హోమిమోడీగారు చెప్పు: భారతదేశమువిషయంలో అలక్షణమేవిధంగానుండునుఅని సత్యమూర్తిగారు ప్రశ్నించిరి— అందుకు సర్ హోమిమోడీగారు సూటిగా సమాధానమునక, "మనము ఎప్పుడు ఏవిధంగా యుద్ధంలో చేరవలసివచ్చినో అసంగతిలో నాకేమీ—యుద్ధంలోచేరినామన్నతరువాత, ఆయుద్ధంలో జయించుటకు అన్నిప్రయత్నాలు చేయవలెను." అని చెప్పెను.

అసఫాలీగారు

అసఫాలీగారు ఉపన్యసించుచు, ఇక్కడశాసనసభలో కాంగ్రెసువారిచ్చిన ఉపన్యాసాల వంటివాటిని జర్మనీపరిపాలనలో ఉండేదేశాలలో చేయనిస్తారాఅని ఆక్షేపించినవారికి సమాధానమిచ్చిరి— "అవును చేయనిస్తారు, గెస్టపో (జర్మనురహస్య పోలీసువర్గము)ను ఎదిరించుటకు మేము సిద్ధంగాఉండేటట్లయితే చేయనిస్తారు— భారతదేశంలో అట్టిగెస్టపోలేదా? కాంగ్రెసు నాయకుల అడుగుజాడలవెంబడి అఖుఫియాపోలీసులు తిరుగుచున్నారు— ఆనాయకులజాబులను విప్పుతీసి మూయుచున్నారు— తనమనోగతభావములను తెలిపినవారలను జైలులోపెట్టుచున్నారు. దొంగలనుపట్టుకొనుటకు పోలీసులకు సహాయముచేయుటం లేదనుచున్నారని గ్రిఫిత్సుగారు ఆక్షేపించినారు ఇది పోలీసులు సహాయముకోరుటకాదు. ఒకదొంగ తనకంటె గొప్పదొంగను పట్టుకొనుటకై సహాయముకోరుటయై ఉన్నది. అందుకు నేను చెప్పేదేమనగా, ఇంటిదొంగనుముందుగా నాకివ్వండి"

భారతదేశంలో బ్రిటీషువారి పరిపాలనము యొక్క అప్రయోజకత్వము ఘోరముగను, నిర్దాక్షిణ్యముగను ఉన్నదనిరి. యూరపుఖండంలోని చిన్నదేశాల స్వాతంత్ర్యమునకై పోరాడుచుంటిమనుచు, బ్రిటీషుప్రభుత్వమువారు, వారి సామ్రాజ్యంలోని భిన్నఖండములకు స్వాతంత్ర్యమునివ్వకుండుట కపటవర్తనముగా ఉన్నదనిరి.

వాణిజ్యశాఖమంత్రి సర్. ఏ. రామస్వామి మొదలియారుగారు ఉపన్యసించబోగా అడుగడుగునా అందరూఅడ్డగించసాగిరి రామస్వామి మొదలియారుగారు కాంగ్రెసుపార్టీవారి వైఖరి అధిక్షేపించి, భారతీయులు యుద్ధప్రయత్నాలకు ఒప్పుకోవడంలేదనుమాట అబద్ధమనిరి. కాంగ్రెసువారిసభ్యులిచ్చినయుక్తులతో ఉపన్యాసాలను తెల్లవారిన్నిసారులు వినియుండుటచే ఇపుడువారి ఉపన్యాసాలవల్ల తనకేమిఆశ్చర్యములేదనిరి.

వెంటనే శ్రీ ప్రకాశగారు మీఉపన్యాసం వల్లంతూడా నాకేమిఆశ్చర్యములేదనిరి.

రామస్వామి మొదలియారుగారు తనఉపన్యాసములో అశ్రద్ధైనదిమైనదేదియుచెప్పలేదనియు, అట్టిదున్నచో తెల్పు, తానుఇంతవరకుచెప్పినట్టియు, మనపరిచినట్టియుపిల్లాంశములను మాటవలెనియుండునియు చెప్పిరి.

మరలసభలో మొదలియారుగారి ఉపన్యాసానికి సభ్యులుఅడ్డుకొనిరి. [illegible] అను కేకలువేసిరి.

మొదలియారుగారు [illegible] ఉపన్యాసమును [illegible] అనిరి.

అందుకుసత్యమూర్తిగారు "మీరువైఖ్యాలను సాగించండి" అనిరి.

భారతదేశము ఒకవంతంగా యుద్ధంలోకి లాగబడినదని అక్షేపించు రామస్వామిగారు సమాధానమిచ్చుచు, బ్రిటీషుప్రభుత్వమువారు యుద్ధమును ప్రకటించినను, ఆప్రకటనలోవాస్తవంలో [illegible] బాధించియుండినదని అనగా, కాంగ్రెసు అనిసభ్యులుకేకలువేసిరి. బ్రిటిషుప్రభుత్వమువారు యుద్ధమును ప్రకటించుటచే డొమినియనులు కూడ యుద్ధములో చేరలేదనుదనిరి [illegible] ప్రకారముఉండినస్థితి [illegible] అనిసభ్యులు [illegible] "శాసనప్రకారము" అనిచెప్పగ "వాస్తవంలో" అనిచెప్పి [illegible]

బాబాసాయిదేశాయిగారు రాజ్యాంగశాసనము [illegible] సూచించిరి. [illegible] ఇప్పటికిన్ని స్పష్టంగా [illegible] అడిగిరి—

సింధులో రహస్యముగా పెట్టిన మందుసామగ్రి

పోలీసులు కుట్రను కనుగొనుట

సింధురాష్ట్రంలో మాహేశ్వర్ స్టేషనువద్ద మందుసామగ్రి, ఆయుధసామగ్రిచాలాచిక్కగా ఉన్నట్లు పోలీసులు దాహార్కు గ్రామంలో చాలాపట్టుదలతో శోధించిరి. దానివల్ల గోహిరి డివిజనులో చిక్కినవారలసెల్ల చంపుటకై చేయబడుచున్నకుట్ర బయటపడినది. జవహర్పూరు ఘాట్కి ముప్పది గ్రామాలలో హత్యలు, దోపిడి చేసిన కుట్రగుంపులో చేరిన ౧౬మంది పేర్లను పోలీసువారు సంపాదించగలిగినారు.

వసంత కుసుమాకరము

బంగారు, వెండి, వంగము, ముత్యములు. పగడములు. మున్నగువాని భస్మములు, కస్తూరి, కేసరి మరియు అనేక పుష్పములరసములందు భావన లివ్వబడినది.

గుణములు— ఈరసముమధుమేహము (Diabetes Mlletus) అట్లే అన్యప్రమేహములందు మంచిగుణమిచ్చును. మూత్రమును పలుమార్లు వచ్చుటను అపును. పుష్టికొఱకు పాలు, తేనె, వెన్న [illegible]; మధుమేహమందు ఉసిరికాయ సిరుతోగాని, మామిడి లేక [illegible] కాయ సిరుతో కాని, న్యగ్రోధాది కషాయముతోగాని దినమునకు [illegible] గోలీలు సేవింపదగును. [illegible] గోలీలుగల డబ్బివెల 3-7-0

Head officeD. A. V. college Pharmacy, Lahore

హకీం జయరాందాస్ వైద్యరాజ్

బ్రాంచి: దయానంద ఆయుర్వేదిక్ కాలేజి ఫార్మసి

కోఠి బస్సుస్థానము, హైదరాబాదు–దక్కన్

లిస్టర్ దంత మంజన

ఇది గ్రహించారిక అందమైనదిగా [illegible] దంతధావన మంజనము దీని ఉపయోగమువల్ల పండ్లు [illegible] తెల్లగాను [illegible] పరిశుభ్రమానము.

వెల డబ్బాం 1కి 0-1-0

అన్ని దుకాణములందును దొరకును.

తయారు:–ది లిస్టర్ మాన్యుఫ్యాక్చరింగుకంపెనీ.

చిన్నపేట, బెంగుళూరుసిటీ. (మైసూరుదేశం)

ఏజంట్లు:–పి. వెంకటస్వామి అండ్ సన్సు,

ఇంపీరియల్ పోస్టాఫీసుయెదురు, హైదరాబాదు-దక్కన్

లక్ష్మీస్టోర్సు, సికింద్రాబాదు స్టేషను ఎదురు, సికింద్రాబాదు.

బుద్ధిమంతులగు తల్లులు యెల్లప్పుడు తమ పిల్లల శరీరారోగ్యము కోరుదురు ★

పిల్లలు సాధారణముగా అజీర్ణవ్యాధిచే గురియగుచుండెదరు. కాన ప్రతిసమయమందును వారిల జీర్ణకోశమును సరియగు స్థితి నుంచవలెను.

ఇన్ఫాంటోల్ శ్రేష్టమగు రసాయనపద్ధతులమీద సిద్ధముచేయబడిన నమ్మకమైన [illegible]. దీనినివాడుటచే పిల్లలజీర్ణకోశమునూ [illegible] చాలమంచిగాయుండును

ఇన్ఫాంటోల్ను జ్ఞాపకముంచుకొనుడు

ప్రతి స్థలమందు దొరకును. సీసా 1కి ధర 15 అణాలు.

Khan Ason.

విద్యార్థులకు గాంధిజీ సలహా

మద్రాసు, సంయుక్త రాష్ట్రములలో సమ్మెల కసమ్మతి

ప్రభుత్వముల బెదరింపులకు ఆక్షేపణ

వర్ధాగంజి, నవంబరు ౧౭

విద్యార్థులకు మహాత్మా గాంధిగారు యీక్రింది సందేశమును పంపినారు–

"నాకు మద్రాసు, సంయుక్త రాష్ట్రములలోని చాలమంది విద్యార్థుల యొద్దనుండి, పండిత జవహర్లాలు నెహ్రూగారి అరెస్టు శిక్షల సందర్భమున వారి ఆగ్రహ ప్రకటన చర్యలను గురించియు, ప్రభుత్వములవారు శిక్షించుదుమని చేసిన బెదరింపులను గురించియు అనేకములైన లేఖలు వచ్చియున్నవి. విద్యార్థులు తమ ఆగ్రహమును తెల్పుటకై సమ్మె చేయకోరుచు, నా సలహా నడుగుచున్నారు. ధీరత్వమును, ఉదారత్వమును ఆగు భారతమాతయొక్క పుత్రులలో నొకడైన నెహ్రూ పండితునకు శిక్షను యావత్ప్రపంచము అవమానముతో తలవంచుకొని ఉండగా భారత విద్యార్థిలోకము ముక్కుమూసుకొని కదలకపోవుట యందు, ఏమియు ఆశ్చర్యము లేదు. అందుచేత నా సంపూర్ణ సానుభూతి వారియెడగలదు. కాని జవహర్లాలు నెహ్రూ గారిని ఖైదు చేసినందున విద్యార్థులు ఆగ్రహమును దెల్పుటకై బళ్ళనుండి బయటికి వచ్చివేయుట తప్పు అని నాయభిప్రాయము. శిక్షించుదుమని భయపెట్టుటలో ఆరెండు రాష్ట్రముల ప్రభుత్వములు అంతకంటె గొప్ప తప్పు చేసినవి.

అయినను విద్యార్థులు తమ ఆగ్రహ ప్రకటనకై చేయదలచిన సమ్మె చేయకుండుటమంచిది. వారు నా సలహాను కోరుటయందలి యథార్థవిషయములు బాగుగా తెలిసి, వారల అధికారము పొందిన ఒక ప్రతినిధిని పంపవలయును. అక్కడి యథార్థవిషయములు చాలకొద్దిగా మాత్రమే నాకు తెలియును. నేను సంతోషముతో సలహానోసు, దానిని ఎవరైన నప్పటికిని, యిచ్చెదను. నేను నాయకత్వము వహించినప్పుడు ప్రయత్నించుచు సమరమందు, వారి హృదయపూర్వక సహకారమును ఎంతవిలువ గలదని పరిగణించుచునో వారికి తెలుసును ఎట్లయినను చేయతగని కార్యమును కొందరపాటుతో చేసినయెడల వారి పోరాటమునకేగాక జాతీయ పోరాటమునకును హాని చేసినవారగుదురు.

భారతదేశరక్షణ నియమాలక్రింద చర్యలు

లక్నో సాదత్ గంజువార్డు కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడగు ఠాకూర్ ప్రసాదు సక్సేనాగారికి నవంబరు ౧౧ వ తేదిన ఒక సంవత్సరము కఠిన కారాగారవాసశిక్ష విధించబడినది. ఈశిక్ష లక్నో జిల్లాజెయిలులో వినిపించబడినది, సక్సేనా గారిని "బి" తరగతి ఖైదీగా చేర్చినారు. సక్సేనా గారు తాను నిర్దోషినని వాదించలేదు. వీరు తన వార్డులో ఇచ్చిన ఉపన్యాసము ఆక్షేపణీయంగా ఉన్నదను కారణముచే వీరిని అక్టోబరు ౧ వ తేదిన అరెస్టు చేసియుండిరి. శిక్ష వినిపించిన మేజస్ట్రేటుగారు తమ తీర్పులో సక్సేనాగారు శాసనముచే స్థాపితమైన ప్రభుత్వముయెడ బుద్ధిపూర్వకంగా ద్వేషమును పురికొల్పుటవలన కఠినశిక్షకర్హులని చెప్పిరి.

నాగపూరు నవంబరు ౬ వ తేదిన అరెస్టు చేయబడిన నాగపూరు రాష్ట్రకాంగ్రెసు కమిటీ అధ్యక్షుడగు సేట్ పూనంచందు రాంకా గారికి ౧౨ వ తేది నరేంద్రాలో మొదటితరగతి మేజస్ట్రేటుగారు భారతదేశరక్షణనియమాల క్రింద ఒక సంవత్సరము కఠినకారాగారవాసశిక్షను, రూ. ౩౦౦ల జుర్మానాను విధించిరి. రాంకా గారు అక్టోబరు ౨౭ తేదిన గుంసారులో ఆక్షేపణీయమైన ఉపన్యాసము చేసిరట.

నాగపూరు కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడగు సర్దారు అమరసింగు సైగాల్ గారిని నవంబరు ౯ వ తేది విలాసపూరులో అరెస్టు చేసియుండిరి. వారికి ౧౨ వ తేదిన ౧౮ నెలల కఠినకారాగారవాసశిక్షయు, మొత్తము రూ. ౨౦౦ల జుర్మానాయు విధించబడినవి. సైగాల్ గారు కొన్ని ఆక్షేపణీయములగు ఉపన్యాసములను చేసిరని వారిపై నేరము.

ప్రభుత్వసహాయము పొందు బళ్ళయుపాధ్యాయుల సంఘప్రధానకార్యదర్శియగు పి. ఆర్. నంబియార్, ఏ. చాతు, పి. చాతు, కె. కనరన్, పి. పిడాల్ నైదియార్ చాంయు మరియొకరు–వీరలను కాలికట్టు సబ్డివిజనల్ మేజస్ట్రేటు నవంబరు ౧౧ వ తేది భారతశిక్షాస్మృతిక్రిందను, భారతదేశరక్షణనియమాలక్రిందను శిక్షలు విధించెను. ఒక శిక్షాస్మృతిక్రింద మూడు నెలలు, ఇంకొకదాని క్రింద ౧ సం॥ము కఠినకారాగారవాసము విధించబడెను. రెండుశిక్షలు ఒకేసారి అనుభవించవలెనని.

పి. ఏ. శంకరన్ గారికి వేలాయుధన్ గార్లకు భారతశిక్షాస్మృతిక్రింద మూడు మాసాలు భారతదేశరక్షణనియమాలక్రింద ఒక ఏడు కఠిన కారాగారవాసశిక్ష విధించబడెను. ఇవి రెండును ఒకేసారి అనుభవించదగినవి, ఇంతేగాక భారతశిక్షాస్మృతిక్రిందనే విధించబడిన ౬ నెలలకఠినశిక్షను ఆయినవుడును మొదటిశిక్షలతర్వాత అనుభవించవలసినట్లు తీర్పు చెప్పబడెను.

ఒక గ్రామంలో సెప్టెంబరు ౨౨ వ తేదిన ఆక్షేపణీయమైన ఉపన్యాసమిచ్చెనను నేరానికై అరెస్టు చేయబడినట్టి కపిలరాయ కాంగ్రెసు సోషలిస్టు అగు జి. బి. ఏకానిగారికి చిదంబరం సబ్డివిజనల్ మేజస్ట్రేటు ఒకసంవత్సరము కఠినకారాగారవాసశిక్ష విధించిరి.

సత్యాగ్రహులపరంపర

కాంగ్రెసునాయకులపట్టీ

గాంధీగారు సిద్ధముచేయుట

మహాత్మా గాంధీగారు ఇంచుమించు ౧౫౦౦ కాంగ్రెసు ప్రముఖులపట్టీని సిద్ధముచేసి వారిని సత్యాగ్రహముచేయుటకై నియోగింపనున్నారట. ఈ ౧౫౦౦ మంది పట్టీలో సర్దార్ పటేలు రాజగోపాలాచారి, కాంగ్రెసు కార్యవర్గసభ్యులు, కాంగ్రెసుమంత్రులు, శాసనసభ్యులైన కాంగ్రెసు ప్రతినిధులు, వీరందరును చేర్పబడినారట. వీరందరును వ్యష్టిసత్యాగ్రహమునే చేయగలరు. వీరందరి సత్యాగ్రహ సమాగమము పక్షందినాలలో ప్రారంభము కాగలదని అనుకొనబడుచున్నది.

హరిజన్ రావచ్చును

మౌలానా అబుల్ కలాం ఆజాదుగారిని విచారించగా ఇటీవల బ్రిటిషు ప్రభుత్వమువారు పత్రికలపై క్రొత్తగా పెట్టినట్టి ఆంక్షలను తొలగించినందున మరల హరిజనపత్రిక ప్రకటింపబడునని తమ స్థానమని చెప్పిరి. మహాదేవదేశాయిగారు పత్రికసంపాదకుల మహాసభలో పాల్గొనుటకు ఢిల్లీకిపోయియున్నారు వారు తిరిగి వర్ధాకువచ్చిన తర్వాత వారితో ఆలోచించి గాంధిగారు హరిజనపత్రికను మరల జారీచేయవచ్చునని కాంగ్రెసు సంబంధము కలవారనుకొనుచున్నారు.

అపూర్వసంగీతసభ

హైదరాబాదు (దక్కన్), నై ౧౧

రెడ్డిహాస్టలులో ౨౧ నవంబరునాడు రాత్రి ౯ గంటలనుండి ౧౨ గంటలవరకు పి. నారాయణరావుగారు గానసభ చేయుచున్నారు. వీరు చాలా ప్రసిద్ధులు రేడియోలో ఎన్ని యోమారులు గానంచేసినారు. ఆంధ్రులు సర్వవిధాల ఆస్తులు గానమందభిమానము కలవారంతా ఈ అపూర్వ గానసభకువిచ్చేసి ఆనందించగలరు. టిక్కెట్టు నిర్ణయాకలకు.

ఆస్ట్రేలియా యొద్ద జర్మనులుమందుగనుల నాటుట

ఆస్ట్రేలియా నౌకాశాఖమంత్రియైన హ్యూస్ గారు నాజీవిమానము దొంగచాటుగా ఆస్ట్రేలియా దగ్గర సముద్రములో మందుగనులు నాటుటచే బ్రిటిషు నావయున్ను అమెరికా నౌకయున్ను మునిగిపోయెనని నవంబరు ౧౩ వ తేదిన ధృఢముగ జెప్పిరి. ఆ విమానము మందుగనులు నాటే చాలా దూరముపోయియుండదనియు దానికోసము విమానములు నౌకలు తెగ వెదకుచున్నవనియు చెప్పిరి.

ఆస్ట్రేలియా యుద్ధవ్యయము అధికమగుట

ఆస్ట్రేలియా యుద్ధవ్యయము జూలైలో ౯ లక్షల పౌనులనుండి అక్టోబరులో ౧౦ లక్షల పౌనులకు అధికమయ్యెనని ఆస్ట్రేలియా కోశాధికారియగు ఏ. డబ్ల్యు ఫ్యాడన్ గారు నవంబరు ౧౩ వ తేదిన రేడియోలో ప్రకటించిరి. మరియు వారు యుద్ధనిధిని హెచ్చుచేయుటకై ఆస్ట్రేలియా ప్రభుత్వము కొన్ని నిబంధనలకులోబడి ప్రజల వద్దనుండి ఋణము తీసుకొనుటకును పన్ను అధికముచేయుటకును ఏర్పాట్లు చేయుచునిరి. ఆదేశ చరిత్రలో యిన్నడు తీసుకోనంత గొప్పఋణముగా తీసుకొనుచుండిరి.

ఇష్తెహార్

అఖీ సదరు మహాకమ్మాసమస్తా గద్వాల వాక్య ౧౦౯౨ సన్ ౧౩౫౦ ఫసలీ ఇందుమూలకముగా సర్వత్రులకు తెల్యపరచేదేమనగా– ఈసంస్థానంస్థాయిలో పాతబడినముపున్నది. ఇది కొన్ని విషయంలో చాలా అర్జీలు పేషులయినవి. తారీఖు ౨౭ జిన్న ౧౩౫౦ ఫసలీ ముతాబిక నంబరు ౯ రం యిస్వీ ఆదివారంనాడు పగలు పది గంటలకు గద్వాల సదర్ మహాకమ్మాలో మొత్తంపనికిరాని యినుపసామానులు హెరాజుఅవును. అనాడు అందరువచ్చి సవాల్ చేయువచ్చును. ఫక్తు

యిట్లు

సిరస్తేదారు

గోలకొండ గ్రంథాలయము

ఆర్యసమాజ ప్రచురణములు

(ఈక్రింది గ్రంథాలు మాకు ప్రేమమందిరమువారు (విలాసము — ప్రేమమందిరం కొత్తపేట-తెనాలిగుంటూరుజిల్లా) విమర్శనార్థమంపినారు. వెలలన్నియు కర్తారులని గ్రహించవలెను. ఇంతవరకును తెలుగులో ఆర్యసమాజ ప్రచారం చాలా తక్కువ. దీనికి ముఖ్యకారణం ఆర్యసమాజంవారు హిందీలోనే తమ యావచ్ఛక్తిని ధారవోయుటయే వారు హిందీకెట్లు శ్రమించుచున్నారో అట్లే ఆంధ్రాది దాక్షిణాత్య భాషలలో ప్రచారకులను సిద్ధముచేసి గ్రంథాలను దాక్షిణాత్య భాషలలో విరివిగా అచ్చువగా (హిందీలోవలె) అచ్చొంచియుండిన యింతవరకెంతయో ఉత్తమ ప్రచారమైయుండెడిది. ఇప్పుడిప్పుడ సూత్రాన్ని గ్రహించినట్లు కనబడుచున్నది. తెనుగులో ఎట్లో అంతకంటె ఎక్కువగా అరవం, మళయాళం భాషలలో వీరు మంచి కృషిచేయవలసియుండును. ఢిల్లీలోని సార్వదేశికార్యప్రతినిధి సభవారు దీనిని గ్రహింతురుగాక)

అవతార మీమాంస

కర్త, పండిత గోపదేవశాస్త్రి పుటలు ౧౨౮ వెల ౧అణా ప్రకాశకులు ప్రేమమందిరము తెనాలి.

ఇందు దేవుడే మానవాది రూపాలదాల్చి ప్రపంచోద్ధరణకై అవతారమెత్తెననుట కల్ల అనియు రామకృష్ణాది మహాపురుషులలోకోత్తర పురుషులేకాని వారు దేవుళ్లుకారని సయుక్తికముగ వాదించియున్నారు

ఇందు "సికిందర్" అనుపదమును ఆంధ్రులు తెలుసుకొనలేదు అలెగ్జాండర్ అంటే తెలుసుకొంటారు కొందరు జైనులు అవతారాలను ఒప్పుకొన్నారు అనగా జైనులుఅనిఅర్థం ఇందు వేదప్రమాణములను కొన్నింటినిచ్చి అవతారములబద్ధములని వ్రాసినారు.

మూర్తిపూజా మీమాంస

కర్తలు, గోపదేవ్ గారును ముIIలక్ష్మీనారాయణగారు పుటలు ౨౦ వెల ౧అర్థణా. విక్రయస్థలం, ప్రేమమందిరం తెనాలి.

ప్రపంచంలో విగ్రహారాధనకు తావేర్పడింది మేము ఏమిస్నీ విగ్రహారాధన చేయమని వారుకూడా ఎన్నోరూపాలతో చేయుచున్నారు. గోరీలపూజ, పడమటికితిరిగి పూజచేయుట, పీరులపెట్టుట అలంపెట్టుట మక్కాలో నల్లరాతిని ముద్దిడుకొనుట, క్రాసు మెడలోవేసుకొనుట, లేక స్వస్తికను వ్రాసుకొనుట ఇవన్నీ విగ్రహారాధనతే జండావందనం విగ్రహారాధనమే!

హిందువులలో ఈయాచారం ముదిరిపోయినది, వేదాలలో విగ్రహారాధనంలేదు పురాణాలలోను అనేకస్థలాలలో దానిఖండనకలదు ఈవిగ్రహారాధన ఎప్పుడుపుట్టెను అనునొంమీమాంస ఈగ్రంథములో అది జైనులవల్ల ఏర్పడెనన్నారు అది బౌద్ధులకాలంలో ఎక్కువవ్యాప్తి అయ్యెననిన్నీ పాణిని కాలానికిముందే విగ్రహాలుచేసి అమ్ముచుండిరనిన్నీ మాఅభిప్రాయం మహమ్మదీయులు విగ్రహారాధనాన్ని బుత్ పరస్తీఅందురు బుత్ అనునది బుద్ధపదభ్రంశమైయుండును అరేబియాలో బుద్ధుల ప్రతిమలు ... అని ఇంగ్లీషులో, ఉర్దూ వారుబద్ధులై యుందురు, ఆశోకుడు అరేబియావరకేకాక దాన్ని దాటి తుర్కీ—గ్రీసుదేశాలవరకు బౌద్ధప్రచారకులను ఒంపయుండెనుగదా!

వేదములలో విగ్రహపూజా నిషిద్ధమున్నదని యీగ్రంథములో ప్రమాణాలుచూపినారు భారతాదులనుండియు చూపినారు.

క్రైస్తవమత సమీక్ష

కర్త గోపదేవుగారు పుటలు ౧౮ వెల ౧అణా ప్రకాశకుడు, ప్రేమమందిరం తెనాలి

క్రైస్తవులలోని కొన్నివిశ్వాసాలను ఏసు కన్యకుపుట్టెననియు, అతనినమ్మితే వాళ్లను కున పాపాలన్నీ కొట్టుకొనిపోవుననియు, ఏసు చనిపోయిన మూడవనాడు మరల శరీరమందుప్రవేశించి పైకిపోయెననియు ఇట్టివిశ్వాసాలు బైబిలులో వ్రాసినారు వాటినింకు ఖండించినారు తుదిలో కొన్ని ఇంగ్లీషువాక్యాలు తెలుగులిపిలో వ్రాసినారు ఆటుకాక ఇంగ్లీషులిపిలో వ్రాసి వాటితర్జుమా వ్రాస్తే బాగుండేది.

యువకుల కర్తవ్యము

కర్త మదనమోహన విద్యాధర్ గారు అనుకర్తలు, పంII గోపదేవుగారును పంII ము లక్ష్మీనారాయణగారును పుటలు ౩౨ వెల ... ప్రకాశకులు ప్రేమమందిరం తెనాలి

ఇందు హిందువులలో ఏవిధంగా మధ్యకాలంలో అనాచారాలు అత్యాచారాలు ప్రవేశించెనో ... హిందువులకెట్లు పతనము కలిగెనో, మరియు క్రైస్తవ మహమ్మదీయులు ... హిందువులలోనుండి కోట్లసంఖ్యలలో ... వృద్ధియయ్యెనో నిరూపించుచు ... అందుకు ... ఉత్తమమైన ... చేయుచున్న ... ప్రచారం ... బాల్యవివాహనిషేధం, ... సాధించరనియు, ... శ్రీమద్దయానంద ... వారి ... దేశమందువ్యాపించే ఆర్యసమాజం చేయవలసిన ... చూపించినారు ... చాలాకరదం

ధర్మము కల్పించేవ్యుడు

కర్త పంII గోపదేవుగారు పుటలు ... వెల ౧అణా ప్రకాశకులు ప్రేమమందిరం తెనాలి

ఈకాలము గోసంతానం ... నష్టముకలిగెను ... ము అనువాద ప్రబంధము ... దము కుతర్కించే ప్రబంధమున్నదనియు ... ర్మంగల్ల ప్రపంచానికెమ్మి నష్టంలేకపోగా అపారలాభమున్నదనియుగ్రంథకర్త గారు ... త్తర పద్ధతితోసులభశైలిలో నిరూపించినారు.

ఆర్యగృహిణి

కర్త మదనమోహన విద్యాధర్ గారు అనుకర్తలు ముమ్మనేని లక్ష్మీనారాయణగారు పII గోపదేవుగారు

పుటలు ౧౩౦ వెల తెలుపలేదు

ఈగ్రంథము వేదశాస్త్రప్రమాణముల తో నిండియున్నది ... గాంధీకవి ... హిందూ స్త్రీలకుకావలసిన ధర్మములన్నియుబాగుగా ...

... నాల్గు ... సులభశైలిలో ... మొదలుకొని ... చెప్పినారు ... లో ... ... సుమారు ... గ్రంథకర్తలు ...

ఆర్యసమాజ ...

కర్త పంII గోపదేవుగారు పంII మదనమోహన విద్యాధర్ గారు ... పుటలు ... వెల ... అణాలు ప్రకాశకులు ప్రేమమందిరం—తెనాలి

ఆర్యసమాజమనగానేమి ... ఆశించేయున్న ... ఆర్యసమాజనియమములున్ను, సమాజసూత్రములున్ను ఆర్యసమాజ కార్యములున్ను, ... శాస్త్రులు ...

వైదికసంధ్య

వ్యాఖ్యాత—పంII మదనమోహనవిద్యాధర్ గారు

అనువాదకులు—ముమ్మనేనిలక్ష్మీనారాయణగారును పంII గోపదేవ్ గారున్ను—

పుటలు ౧౩౦ వెల ... అణాలు,

ప్రకాశకులు—ప్రేమమందిరం తెనాలి

... వేదమంత్రాలు నిత్యపూజావిధులలో ... వినియోగించబడినవి అట్టి ... ... స్వస్తివాచకము, శాంతి ... అగ్నిహోత్రవిధి, సంధ్య, ... ధ్యానమంత్రములు, స్నానమంత్రాలు భోజనసమయమంత్రాలు, ... సంపూర్ణముగా నిచ్చియున్నారు వ్యాఖ్యానము బాగుగా ఉన్నది—కాని టీక మాత్రమేకాక తాత్పర్యం కూడా వ్రాసియుంచిన బాగుండేది,

(గమనిక—పై గ్రంథాలను ఆంధ్రులు తప్పకుండా కొని ... ఆంధ్రదేశమందలి ఆర్యసమాజప్రచారమునకు ... ప్రోత్సాహమియ్యవలెను ... ఆర్యవాఙ్మయ మంత ... నిజాం రాష్ట్రములో ... పుస్తకములవిక్రేతలవద్ద ఏర్పాటు చేయుటకై ప్రకాశకులను కోరుచున్నాము)

సంవత్సరము చందా
౨ హాలీ రూపాయిలు
ఆరుమాసాలకు
౧ రూపాయి
బ్రిటిషిండియాకు
సం॥చందా
౪-౮ రూపాయిలు
పాతప్రతులకు
వెల ప్రత్యేకము

గోలకొండ పత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only Popular Paper That reaches The masses In the Dominions — Best Medium of Advertisement

Volume 15 Hyderabad-Dn. Monday 18 November 1940 *Number* 54

సింధు రాష్ట్రానికి గట్టి ప్రభుత్వము

నాయకులలో మౌలానా ఆజాదుగారి ఆలోచనలు

అన్ని పక్షములవారు తోడ్పడవలెనుట

మౌలానా అబుల్ కలాం ఆజాదుగారు నవంబరు ౧౪వ తేదీన కరాచీలో అనేక నాయకులను మంత్రులను దర్శించి సింధురాష్ట్రములో దౌర్జన్యములను తొలగించుట ఎట్లను విషయమై చాలా ఆలోచనలు చేసిరి. అందుకై సింధు రాష్ట్రంలో చీటికిమాటికి మారని ఒక గట్టి మంత్రివర్గము ఉండుట అవసరమని తలచినారు. అన్ని పక్షములవారు ఈమంత్రివర్గంలో చేరి ఇది స్థిరంగా ఉంటుంది కాని కాంగ్రెసుపార్టీ వారు ఇతర పార్టీలవారితో కలసి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలెనన్నచో కాంగ్రెసు కార్యవర్గంవారు అంగీకరించుట అవసరము. ఈలోగా ఏమి చేయవలెనని దౌర్జన్యాలే విజృంభకుండ తాత్కాలికమైన గట్టి ప్రభుత్వము పనిసాగించుచున్న ంతకాలము శాసనసభలో కాంగ్రెసుసభ్యులు ఆ ప్రభుత్వమును వ్యతిరేకించకుండ ఉండుట మంచిదని ఆజాదుగారు కాంగ్రెసువారికి బోధించినారు. అందుపై హిందూపార్టీవారుకూడ అదే పద్ధతిని చేయుటకు ఒప్పుకొన్నారు. ఇప్పుడు మంత్రులుగ నున్నవారు తాము చేసిన పనులను తెల్పి, కాంగ్రెసువారి దృష్టిలో ముఖ్యమైనదానిని తాము చేయజాలకపోయినందున గల ఆటంకాలను ఆజాదుగారికి వివరించుకొన్నారు. ముత్తంమీద కాంగ్రెసువారు, ... ఆజాదుగారి సూచనప్రకారము కొంతకాలము ... మానుట కంగీకరించినారు.

రష్యాకు బ్రిటనువారు పెట్టిన ఆశ

రష్యాజవాబింకను రాలేదు

ఒక జెర్మనీ రష్యాను ... సహాయము పొందుటకు ఏమేమో సంభాషణలు సాగించుచు బ్రిటిషువారు యిదివరకే రష్యా సంతృప్తిని సంపాదించుకొనుటకై యత్నించినట్లు ఇప్పుడు మాటిర్ ... ద్వారా తెలియుచున్నది. బ్రిటిషువారి సూచనలు ... బ్రిటిషురాయబారి ... రష్యా డిప్యూటీ విదేశాంగ మంత్రియగు ... కి అక్టోబరు ౨౨వ తేదీన అందినవి. బాల్టికురాజ్యాలన్నీ రష్యాలో విలీనమైనట్లు ఒప్పుకొందుమనియు, యుద్ధానంతరము శాంతి సంధిలో గాని రష్యానుకూడ నిర్ణయకర్తలలో ఒకరిగ చేర్చుకొనుదుమనియు, రష్యాపై ఎవరుగాని చేసేయుద్ధంలో తాము చేరము అని బ్రిటిషువారు సూచనలు చేసినారట. ఈ సూచనలకు రష్యావారి జవాబు యింకను పంపబడలేదట. ... బ్రిటిషువారు రష్యానుండి ఏమి కోరినారో ఏమో!

యువరాజుగారి బోధ

హైదరాబాదు దక్కన్, ౧౭ నవంబరు ... శ్రీబిరారుయువరాజుగారి గౌరవార్థము ఉస్మానియా విద్యాపీఠమువారు విందుచేసిరి. ఆ సందర్భంలో శ్రీయువరాజుగారిట్లు మాటాడిరి. "విద్యార్థులు తమ ... విశ్వాసప్రకటన చేయుట చాలసత్యమైన వాక్యములుగా నున్నవి. శ్రీవారి పర్యవేక్షణ వృద్ధికి వచ్చిన ఈ సంస్థ ఆత్మభక్తిని ప్రకటించుట సమంజసమే. ప్రతి దేశములోను విద్యార్థులపైననే దేశముయొక్క భావిస్థితి ఆధారపడియుండును. విద్యార్థులు విద్యముగించి కొన్నతర్వాత తమ దేశాన్ని తమ చర్యలచే నలిగించి కీర్తివంతముగా చేయగలరు.

మనపూజ్యప్రభువుగారి శ్రద్ధమూలమున విద్యాపథము అందరికినడుమ యోగ్యమై యున్నది. ఈ విద్యాపీఠములో కేవలము జ్ఞానమేకాకుండా కార్యవాదులు ఉత్పత్తియై దేశానికిని ఏలికకును సేవ చేయగలవారని నా కోరికయైయున్నది. మీరందరున్నూ ఐకమత్యముతోను, పరస్పర సహాయముతో అభివృద్ధిపొందవలెనని నేను కోరుతాను.

అడవి మనుష్యుడు

లిట్వియాలో అడవులలో నుండువారలు మరొక అడవిమనుష్యుని కనుగొనినారు. కోతిఆకారము కాని మనుష్యుడేనట. అతనిని పట్టుకొనటలోగా ఒక చెట్టునుండి ఇంకొకచెట్టుకు అతివేగంగా ఎగురుచు, ఎంతో కష్టముమీదగాని అతడుదొరకలేదట. మంచిబలశాలియట. దొడ్డుతోలు. శరీరమంతటను రోమములు. చదువనుగాని, వ్రాయనుగాని రాదు. అతనిని ఒక పట్టణంలో డాక్టర్లును, సైంటిస్టులను పరీక్షించుట కారంభించినారు. వారల ప్రశ్నలకాతడు కోతిసంజ్ఞతో జవాబిచ్చెను. అడవిమనుష్యుని నివాసమగు గుహను పరిశీలించగా అందులో పండుకొనడానికి ఆకులు, గడ్డిమాత్రమే పడకగానుండెను. వంట పాత్రలుగాని, నిప్పుకాని లేకుండెను. అందువల్ల వృక్షఫలములు, పక్షులమాంసము తిని అతడు జీవించుచుండునని ఆడాక్టర్లు ఊహించుచున్నారు.

మోసగాళ్లు నవాబులవలె ప్రవర్తన

షాహుకార్లను మోసముచేయుట
భిన్న రాష్ట్రములలో వారిఅరెస్టు

హైదరాబాదు, నవంబరు ౧౭

సికింద్రాబాదు, బొంబాయి, మద్రాసులలోని చాలమంది వ్యాపారస్తులను షాహుకారులను మోసముచేసినందుకు గురించి ఇక్కడి పోలీసు ఉఖ్యాఅధికారి ఫజల్ రసూల్ ఖాన్ గారు పరిశోధనచేసి వీరిని లక్షలవరకు మోసగించి లాగినట్లు కనుగొని — అరెస్టుఅయినవారి పేర్లు సయ్యద్ షరీఫ్ ఫినాజీ హుసేను (నిజామాబాదు గిర్దావరు), జాహిద్ హుసేను, సయ్యద్ మన్ హుసేన్ ఖాద్రి (అప్కారి చౌకీదారు, కంట్రాక్టరు అల్తాఫుల్ రహమాన్ కమీషన్ ఏజెంటైన దామోదర్, షరీఫ్ మహమ్మదు, వీరలేవిధంగా మోసంచేసేది పోయిన సంచికలో తెలుపబడెను.

ఈ విధముగా షాహుకారు యొద్దనుండి రూ॥౧౪,౧౦౦, మద్రాసులోను రూ॥౨౨,౬౦౦ బొంబాయిలోనుకాజేసిరి ఇంతవరకు హైదరాబాదు ఖుఫ్యావారు యిటువంటి ౨ మోసపు పెట్టెలను పట్టుకొని వార్తలు తెలిసినతరువాత, మద్రాసునుండి బొంబాయినుండి పోలీసు అధికారులు హైదరాబాదుకువచ్చి శ్రీయుత ఫజల్ రసూల్ ఖాన్ గారితో కలిసి పరిశోధన జేయుచున్నారు.

అరెస్టయినవారిని కోర్టువారు జమానతుమీద వదలిరి. మీరు తమమోసములలో సంబంధమున్న హైదరాబాదులోని కొందరు గొప్పవారి పేర్లుకూడ చెప్పిరి. ఈ కేసునుగురించి యింకను ... జరుగుచున్నది.

బ్రిటిషు రేవులవద్ద శత్రువుల ... మందుగుండులు

బ్రిటిషు రేవులను పోవుమార్గంలో సముద్రమందు శత్రువులమందుగుండులు ... మరలతిగములను తొలగించే ... బ్రిటిషునావలు సముద్రంలో ... బ్రిటిషు ...

డీగాల్ గారి ఫ్రెంచి సేనయొక్క ... ఒక పహరా నావకూడ శత్రువర్యచే మునిగిపోయినది.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము

క్రొత్త ఎన్నికలు

హైదరాబాదు దక్కన్, ౧౭ నవంబరు.

నవంబరు ౮ సోమవారం సాయంకాలము జరిగిన మహాజనసభలో ఈసంవత్సరమునకు నిమ్నకింది కార్యనిర్వాహకవర్గము ఎన్నుకొనబడినది.

అధ్యక్షులు—శ్రీరాజాబహద్దూరు వెంకటరామారెడ్డిగారు, ఓ, బి ఇ,

ఉపాధ్యక్షులు—శ్రీఅక్కినేపల్లి జానకిరామారావు, శ్రీకొండా వెంకటరంగారెడ్డి గార్లు

గౌరవకార్యదర్శి—శ్రీరావాడ సత్యనారాయణగారు,

సహాయ కార్యదర్శి—శ్రీమాన్ శిరోమణి సి. హెచ్ రంగాచార్యులు గారు,

గౌరవ గ్రంథపాలకులు—శ్రీదిగుమర్తి వెంకట శేషయ్యగారు,

కార్యనిర్వాహక సభ్యులు
శ్రీ ఇల్లిందల సీతారామారావు,
,, ఖండవల్లి లక్ష్మీరంజనము
,, కల్వకోలను వెంకట్రామయ్య,
,, ఎ. సుందరరాజు నాయుడు,
,, ఆర్ రామలింగారెడ్డి,
,, కొమ్మిడి సుబ్బారావు,
శ్రీమాన్ ... ఎం ఏ
,, ఆది ... అప్పయ్య
,, డాక్టర్ ... రామయ్య గార్లు

... శతావధాని వేదాల తిరువెంగళాచార్యస్వామి, శ్రీ ... గార్లు
రా. సత్యనారాయణ
కార్యదర్శి.

... సత్యనారాయణస్వామి గారు

హైదరాబాదు ... సత్యనారాయణస్వామిగారు ... శ్రీ ... ఉపన్యాసము చేయుట ... ఉన్నారు.

అయిదేండ్ల బాలిక శిశువును కనుట

ఎవరివల్ల సంతానమైనది
నిజము తేలలేదు

లీనా మెడీనాఅను అయిదేండ్ల బాలిక దక్షిణ అమెరికాలో ఒకఆస్పత్రిలో ఆపరేషను బల్లపై ఒక మగశిశువును కనినది—అప్పుడు ఉండుండి డాక్టర్లు ఆశ్చర్యము వహించుచుండిరి. లీనా మెడీనా సగం భారతీయురాలివలెను, సగము స్పెయినుదేశీయురాలివలెను ఉండును. ఆమె మూడడుగుల యెత్తుమాత్రమే ఉన్నది. ఆమెకు పుట్టినశిశువు ఐదు పౌండ్ల తూకముండెను.

ఇంతచిన్నపిల్లకు ఈశిశువు ఎట్లుపుట్టెనను ప్రశ్ననుగూర్చి ఇపుడు చికాగోలో డాక్టర్లు పరిశోధనచేయుచున్నారు. లీనాతల్లి విక్టోరియా అనునామె లీనా ఒకబయలులో పండుకొనియుండగా "తిరాకో"అను ఒక పాము కరచినట్లును, ఆపాము సాధారణంగా యౌవనములో పండుకొనే స్త్రీలపై తన ప్రభావము చూపుచుండునని భారతీయులు చెప్పుదురనియు చెప్పినది. లీనాకండ్రి "పసనతీర్థం" అనే ఒక సరస్సున్నదనియు అక్కడమునిగేవారలు సంతానము కనగలరనియు, లీనా ఆసరస్సులో స్నానంచేస్తూ ... కయుండవచ్చనియు చెప్పినారు.

జ్వరవిషయము

... శాస్త్రపరిశోధకులు జ్వరముగురించి నూతన విషయములను తెలియపరచినారు, ... రక్తము ... జ్వరవిఘ్నములు ...

... స్వభావము ... జ్వరము ... శరీరమునకు ... సర్వసాధారణమగు ... కలుగును ...

జ్వరపీడితులకు పాలన్న ... పదార్థములు ... బలహీనులైన ... నూతనయౌవ్వనమును ... సాధారణముగా అన్ని ఆస్పత్రులలోను ... ఏర్పాటుచేసినారు.

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press. Hyderabad Dn, Editor S. Prathapa Reddy B. A B.L.